APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 19 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 78 | పేజీలు : 12 | వెల : 5/-



## అగ్నిప్రమాదంలో అంబులెన్స్ దగ్ధం

2 లో..




## హిడ్మా హతం

- మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ
- ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత హిడ్మా హతం
- ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు హతం

**మారేడుమిల్లి- నీలగిరివార్త :** మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేకమంది లొంగిపోగా, పలువురు అగ్రేతలు పోలీస్ తూటాలకు బలయ్యారు. తాజాగా మరో అగ్రనేత హిడ్మా సైతం నేలకొరిగాడు. వచ్చే మార్చి లోగా నక్సల్స్‌ను అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనకు అనుగుణంగా ఆపరేషన్ కగార్‌తో బలగాలు దూసుకు పోతున్నాయి. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నారు. హిడ్మాపై కోటి, ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉన్నాయి. మంగళవారం ఉదయం

మిగతా 2వ పేజీలో..

# కేంద్రంతో కలిసి

- 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో 10శాతం ఉంటాం
- ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు
- వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం
- పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నట్లు సిఎం రేవంత రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం వెల్లడించారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా




ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్‌ఆర్‌ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం అని వివరించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. తరవాత అభివృద్ధి గురించే మాట్లాడుతామని అన్నారు. అభివృద్ధిలో దూసుకు

మిగతా 2వ పేజీలో..



## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన అవగాహన

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్‌తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా ఓపెన్ వర్సిటీ అభివృద్ధి చెందనున్నది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అందించనున్నది. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ మేరకు దాని సిఇవో అధ్యక్షుడు పీటర్ స్కాట్ కు ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో..



## ఏపీలో హై అలర్ట్!

- రాష్ట్రంలో 60-70 మంది మావోయిస్టులు
- ఇప్పటికే పలు ప్రాంతాల్లో దాడులు
- విజయవాడలో 32 మంది అరెస్టు
- హిడ్మా మృతితో దళాలు ఏపీ వైపు రాక

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)** ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టుల కదలికలు పెరగడంతో రాష్ట్రం మొత్తం హైఅలర్ట్‌లో ఉంది. పలు జిల్లాల్లో దాడులు, తనిఖీలు జరిగి పలువురు మావోయిస్టులు అదుపులోకి వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టుల కదలికలు ఎక్కువవుతున్న నేపథ్యంలో రాష్ట్రం మొత్తం

మిగతా 2వ పేజీలో..



## మహిళలకు కోటి చీరలు

- నేటి నుంచి రెండు విడతలుగా కార్యక్రమం
- నెక్లెస్ రోడ్డు ఇందిరా విగ్రహం వద్ద సిఎం ప్రారంభం
- అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలోని మహిళలకు కోటి చీరలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అయ్యింది. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా

మిగతా 2వ పేజీలో..

## ఆపరేషన్ కగార్ విజయవంతం అయినట్లే

- అంతర్గత కలహాలతోనే మావోయిస్ట్ పార్టీ పతనం
- గిరిజనుల సమస్యలపై పోరాటాలు ఆపలేం
- ప్రొఫెసర్ హరగోపాల్ వ్యాఖ్య



**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ సక్సెస్ అయినట్లే భావిస్తున్నామని పౌర హక్కుల సంఘం నేత

మిగతా 2వ పేజీలో..

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

- అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం
- కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు- 2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం- 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్




భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్రప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు

మిగతా 2వ పేజీలో..



## ఎసిబి రాకతో గోడదూకిన లంచగొండి ఎస్ఐ

- పట్టుకుని విచారణ చేపట్టిన పోలీసులు
- ఎస్ఐ పట్టివేతతో గ్రామస్థుల సంబరాలు

మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్లో ఒక వింతైన ఘటన చోటుచేసుకుంది.

2 లో..

## 21న జాతీయ రహదారుల దిగ్బంధం

- పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి
- పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి
- ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కెటిఆర్

**ఆదిలాబాద్- నీలగిరివార్త :** అన్నదాతలకు మద్దతుగా ఈ నెల 21న జాతీయ రహదారుల దిగ్బంధం నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ అన్నదాతలు భారీగా తరలి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతాంగం ముఖ్యంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళన చేపడుతున్నామని అన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి, సోయా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం



పట్టించుకోవడంలేదని కేటీఆర్‌కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతన్నలకు ఇచ్చిన హామీలన్నింటిని పక్కన పెట్టిందని, కనీసం పండిన పంటలను అమ్ముకోవడంలో కూడా సహకారం అందించడం లేదని తెలిపారు. రైతన్నల సమస్యల పరిష్కారానికి పోరాటాలు మాత్రమే మార్గం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని రకాల పోరాటాలను చేసేందుకు మా పార్టీ సంసిద్ధంగా ఉన్నది. పార్టీ రైతన్నలకు అండగా ఉంటుంది. మొన్న ఆత్మహత్య చేసుకున్న హడావు దీపక్



## ఎఐని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు

- ప్రత్యామ్నాయాలను కూడా అన్వేషించాలి
- గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్

**లండన్- నీలగిరివార్త డెస్క్:** ఎఐని గుడ్డిగా నమ్మి మోసోవద్దని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ హెచ్చరిక చేశారు. ఏఐ ఇచ్చే సమాధానాలను గుడ్డిగా నమ్మొద్దంటూ యూజర్లకు సూచించారు. అలాగే, ఏఐ కంపెనీలకూ కీలక సూచన చేశారు. ఏఐ పెట్టుబడుల బూమ్ ఏ దశలోనైనా పగిలిపోవచ్చని, అందుకు కంపెనీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ప్రభావానికి ఎవరూ

మిగతా 2వ పేజీలో..

## వాట్సాప్‌లో మీ సేవ పోర్టల్

- నేరుగా పొందేలా అవకాశం
- ప్రారంభించిన తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్రంలో మీ సేవ సేవలు అందుబాటులోకి వచ్చాక కుల, ఆదాయ వంటి ఇతరత్రా సర్టిఫికెట్స్ పొందడం ఈజీ అయిపోయింది. అయితే ఈ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పదే పదే మీ-సేవ కేంద్రాలకు వెళ్లే శ్రమ తగ్గించడానికి, మీ-సేవకు సంబంధించిన అన్ని సేవలను ఇకపై వాట్సాప్ ద్వారానే అందించనుంది. తెలంగాణలో ఇకపై వాట్సాప్‌లోనే మీ-సేవ సర్టిఫికెట్లు అందనున్నాయి. వాట్సాప్ మీసేవ సర్వీసులను(మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్) బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణలో మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ద్వారా పొందే విధంగా ఏర్పాట్లు చేశారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంతో ఈ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. మీ సేవ సెంటర్స్ చుట్టూ తిరిగే పని లేకుండా సేవలను సులభతరం చేసింది తెలంగాణ ప్రభుత్వం.. వినియోగదాలు




## టి సాట్ ద్వారా పోటీ పరీక్షల కంటెంట్

- టి-సాట్ నెట్వర్క్ కంటెంట్ అన్ని స్థాయిల్లో ఉపయోగం
- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

వాట్సాప్ లోనే సర్టిఫికెట్స్ పొందే అవకాశం కల్పించింది. మీ-సేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత దానికి సంబంధించిన తాజా అప్‌డేట్స్ అన్నీ వాట్సాప్‌లోనే చెక్ చేసుకోవచ్చు. అంతేకాకుండా దరఖాస్తు చేసిన సర్టిఫికెట్ ఆమోదం పొందితే ఆ సర్టిఫికెట్‌ను సైతం వాట్సాప్ ద్వారానే డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం

మిగతా 2వ పేజీలో..

## పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

2 లో..

- ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలపాలి
- లేదంటే సిఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా
- ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు





## తుదిదశకు శాసనమండలి పునరుద్ధరణ పనులు

2 లో..

- పనులు పరిశీలించి సూచనలు చేసిన సిఎం రేవంత్

## అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు

- బతికున్న వారు వెంటనే లొంగిపోవాలి
- కేంద్రమంత్రి బండి సంజయ్ హితవు

**వేములవాడ, నీలగిరివార్త :** అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్



చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. వారిని

మిగతా 2వ పేజీలో..

# పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

- ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలిపాలి
- లేదంటే సీఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా
- ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు

**వరంగల్, నీలగిరివార్త :** పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవైసార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో



విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, చల్లా ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శిం చారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లు, కార్పొరేట్లకు లాభం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మేలుకోకపోతే తెల్ల బంగారం పత్తిని తెచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరిం చారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించాక పత్తి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని అన్నారు.

## అగ్నిప్రమాదంలో అంబులెన్స్ దగ్ధం

### నవజాత శిశువు, ఓ వైద్యుడు సహా మొత్తం నలుగురు మృతి

**గాంధీనగర్ :** గుజరాత్ లో ఘోర ప్రమాదం సంభవించింది. అంబులెన్స్ లో మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో నవజాత శిశువు, ఓ వైద్యుడు సహా మొత్తం నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్‌లోని అర్వల్లి జిల్లాలో గల మోడసా పట్టణ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన శిశువు అనారోగ్యంతో బాధపడుతుండటంతో చిన్నారిని మోడసాలోని ఆస్పత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం అహ్మదాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి అంబులెన్స్‌లో తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 1 గంట ప్రాంతంలో మోడసా-ధన్సురా రహదారిపై అంబులెన్స్‌లో మంటలు చెలరేగాయి ఆ సమయంలో అంబులెన్స్‌లో శిశువు తండ్రి జిగ్నేష్ మోచి (38), అహ్మదాబాద్‌కు చెందిన వైద్యుడు శాంతిలాల్ రెంటియా (30), నర్సు భూరిబెన్ మనత్ (23) ఉన్నారు. ఈ ప్రమాదంలో వారు సజీవదహనమైనట్లు పోలీసులు వెల్లడించారు. అంబులెన్స్ డ్రైవర్, మరో ముగ్గురు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. వారు కాలిన గాయాలతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తుదిదశకు శాసనమండలి పునరుద్ధరణ పనులు

### పనులు పరిశీలించి సూచనలు చేసిన సిఎం రేవంత్



**హైదరాబాద్- నీలగిరివార్త :** శాసనమండలి భవనం పనులు చివరిదశకు చేరాయి. పాత శాసనసభ భవనాన్ని అందంగా తీర్చి ముస్తాబు చేస్తున్నారు. దీంట్లో మండలి కార్యకలాలపు జరుగనున్నాయి. దీంతో రెండు సభలు ఒకే ప్రాంగణంలోకి అందుబాటులోకి రానున్నాయి. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి అసెంబ్లీ ఆవరణలోని శాసన మండలి మరమ్మతు పనులు పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పనులను సమీక్షించిన సిఎం పలు సూచనలు చేశారు. తుదిద శకు చేరుకున్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## టి సాట్ ద్వారా పోటీ పరీక్షల కంటెంట్

### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ - నీలగిరివార్త :** పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు నాణ్యమైన కంటెంట్ అందిస్తున్న టి- సాట్ ను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందించారు. ఉపాధ్యాయ ఉద్యోగ పరీక్ష డీఎస్సీకి టెట్ అర్హత తప్పనిసరి కావడంతో అభ్యర్థులందరూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ ద్వార సంసిద్ధులు కావాలని సూచించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఉపాధ్యాయ అర్హత పరీక్షలను ప్రతీ ఏటా రెండు సీజన్లలో నిర్వహిస్తుండగా నిత్యం అందుబాటులో ఉండే టి-సాట్ నెట్వర్క్ కంటెంట్ అన్ని స్థాయిల్లో అభ్యర్థులకు ఉపయోగ పడుతుందని మంత్రి గుర్తుచేశారు. టి-సాట్ టీజీ టెట్-2026 డిజిటల్ కోచింగ్ పోస్టర్ ను సచివాలయంలో మంత్రి ఆవిష్కరించారు.

## ఎసిబి రాకతో గోడదూకిన లంచగొండి ఎస్ఐ

### పట్టుకుని విచారణ చేపట్టిన పోలీసులు

**మెదక్- నీలగిరివార్త :** మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్లో ఒక వింతైన ఘటన చోటుచేసుకుంది. సాక్షాత్తూ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ తన పోలీస్ స్టేషన్ గోడ దూకి పారిపోయాడు. ఒక కేసుకు సంబంధించి రూ.20వేలు లంచం తీసుకుంటూ ఎస్ఐ రాజేశ్.. ఏసీబీకి పోలీస్ స్టేషన్లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. దీంతో అతడ్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న సమయంలో అక్కడి నుంచి పరుగు లంకించుకున్నాడు. ఏసీబీ అధికారుల నుంచి తప్పించుకుని పారిపోయాడు రాజేశ్. దీంతో ఎస్ఐ రాజేశ్ ని వెంబడించి, చివరికి ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అయితే, ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎస్సై రాజేశ్.. ఏసీబీకి చిక్కడంతో స్థానికులు సంబరాలు చేసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు పెద్ద సంఖ్యలో చేరుకున్న స్థానికులు.. పోలీస్ స్టేషన్ ముందు టపాసులు కాల్చారు. లంచగొండి ఎస్ఐని శిక్షించాలని కోరారు.

## అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు

మొదటిపేజీ తరువాయి..

చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమాయక,పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## వాట్సాప్‌లో మీ సేవ పోర్టల్

మొదటిపేజీ తరువాయి..

కల్పించారు. 8096958096 వాట్సాప్ నెంబర్ ద్వారా మీ సేవ సర్వీసెస్ ఉపయోగించుకోవచ్చు. ఇన్కమ్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, రెసిడెన్సీ సర్టిఫికెట్, కమ్యూనిటీ / డేట్ ఆఫ్ బర్త్, పోలీస్ చలాన్, రెన్యువల్ ఆఫ్ రేషన్ షాప్స్, టెంపుల్ సర్వీసెస్, బిల్డింగ్ పర్మిషన్, వెహికల్ లైఫ్ ట్యాక్స్, లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్ సేవలు ఇక వాట్సాప్ లోనే పొందొచ్చు. త్వరలోనే మరిన్ని వాట్సాప్ సర్వీసులను ప్రారంభించనున్నది ప్రభుత్వం.. వాట్సాప్ లో 580 ప్రభుత్వ సర్వీసెస్ ను అందించడానికి ప్రభుత్వ ప్రణాళికలు చేస్తోంది.

## హిడ్మా హతం

మొదటిపేజీ తరువాయి..

6 గంటల నుంచి ఆ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామంలో జన్మించిన మద్వి హిడ్మా.. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందారు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళవారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు-భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య, అనుచరులతో కలిపి మొత్తం ఆరుగురు ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పర్వతి గ్రామానికి చెందిన స్థానిక మూరియా తెగకు చెందిన వ్యక్తి . 1981వ సంవత్సరంలో జన్మించిన హిడ్మా 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. 2000 ప్రారంభంలో మావోయిస్ట్ ఉద్యమంలో చేరి, క్రమంగా అగ్రస్థానానికి ఎదిగాడు. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్ట్), పీఎల్‌జీఏ బెటాలియన్ 1 కమాండర్‌గా దండకారణ్య ప్రాంతంలో (ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, దంతేవాడ ప్రాంతాలు) పనిచేస్తున్నాడు. 2010లో జరిగిన దంతేవాడ దాడి (76 సీఆర్పీఎఫ్ సిబ్బంది హతం), 2013 జీరామ్ ఘాటి నరమేధం వంటి పలు పెద్ద దాడుల్లో ప్రధాన సూత్రధారి హిడ్మా అని ఆరోపణలు ఉన్నాయి. ఏడాది హిడ్మా సీపీఐ (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీగా పదోన్నతి పొందినట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది. హిడ్మాను పట్టుకోవడం కోసం పోలీసులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ప్రకటించారు. అడవుల భౌగోళిక పరిజ్ఞానం, గెరిల్లా యుద్ధ వ్యూహాలు, స్థానిక నెట్‌వర్క్‌లను ఉపయోగించడంలో హిడ్మా సిద్ధహస్తుడు.

## ఎఐని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు

మొదటిపేజీ తరువాయి..

అతీతులు కాదని పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో మౌలిక సదుపాయాలు, పరిశోధనలపై 5 బిలియన్ పౌండ్లను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. బీబీసీకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రస్తుత ఏఐ మోడళ్లలో తప్పులు చేసే అవకాశం ఉందని, అందువల్ల ఇతర టూల్స్‌తోనూ సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం అవసరమని సుందర్ పిచాయ్ అభిప్రాయపడ్డారు. ఏఐపైనే ఆధార పడకుండా, విభిన్న మాధ్యమాలతో కూడిన సమాచార వ్యవస్థ ఉండటం ముఖ్యం అని పేర్కొన్నారు. 'ఆ కారణంగానే ప్రజలు గూగుల్ సెర్చ్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. కచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు మేం చాలా కృషి చేస్తాం' అని ఆయన చెప్పారు. సృజనాత్మక రచన వంటి విషయాల్లో ఏఐ ఉపయోగకరమే అయినా.. ఏఐ చెప్పిందంతా నమ్మడం సరికాదని పిచాయ్ చెప్పారు. ఈ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతలో కూడా కొన్ని పొరపాట్లు తప్పవని ఆయన తెలిపారు. ఇటీవల గూగుల్ తన జెమినీ చాట్‌బాట్ ఆధారిత ఏఐ మోడ్‌ను సెర్చ్‌లో ప్రవేశపెట్టింది. వినియోగదారులకు నిపుణులతో మాట్లాడుతున్న అనుభవం ఇవ్వడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుత ఏఐ పెట్టుబడుల వృద్ధి రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ, దానిలో అహేతుకత కూడా కనిపిస్తోందన్నారు.

## మహిళలకు కోటి చీరలు

మొదటిపేజీ తరువాయి..

మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తోందని చెప్పారు. సమాజంలో మహిళల గౌరవం, ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల పథకం ఇదని వెల్లడించారు. బుధవారం నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో మొదటి విడతగా, మార్చి 1 నుంచి 8 వరకు రెండో విడతగా పట్టణాల్లో చీరల పంపిణీ జరగనుంది. మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కానుక ఇది అని మంత్రి పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించ నున్నారు. ఇందిరమ్మ చీరలకు సంబంధించి మంత్రి సీతక్కతో పాటు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారుల సమావేశంలో సీఎం సమీక్షించారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరను అందించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ కోసం చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేస్తున్నారు. ఉత్పత్తి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉత్పత్తికి అనుగుణంగా చీరల పంపిణీని రెండు దశల్లో చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. తొలిదశలో ఇందిరా గాంధీ జయంతి నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. రెండవ దశలో పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు చీరల పంపిణీ పూర్తి చేయాలన్నారు.

## ఆపరేషన్ కగార్ విజయవంతం అయినట్లే

మొదటిపేజీ తరువాయి..

ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. అగ్రనాయకులంతా హతం కావడం, ఉన్నవారు లొంగిపోవడం, మావోలకు ప్రజల్లో మద్దతు కరువవ్వడం వంటి కారణాలతో వారి ఉనికి ప్రమాదంలో పడిందన్నారు. ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు మరో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఈ ఘటనపై ప్రొ. హరగోపాల్ హైదరాబాద్‌లో స్పందించారు. 25 ఏళ్ల క్రితం ఉన్న పరిస్థితులు ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో లేవన్నారు. అలాగే ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో వారికి మద్దతు లేదని చెప్పారు. మావోయిస్టు పార్టీ పూర్తిగా అంతమైనా ఆదివాసీల ఉద్యమాలు మాత్రం ఆగవని ప్రొ.హరగోపాల్ కుండబద్దలు కొట్టారు.పార్టీలోని భిన్నాభిప్రాయాలు, విభేదాల వల్లే మావోయిస్టు పార్టీకి ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉాజ్యంలోని మార్పులు, ప్రజల్లో మావోయిస్టు పార్టీకి సపోర్ట్ లేక పోవడం కూడా ఒక కారణమని ప్రొ. హరగోపాల్ స్పష్టం చేశారు. మావోయిస్టుల్లో చీలికలు, విభేదాలు, అభిప్రాయ బేధాలు వలన మావోయిస్టు పార్టీ క్షీణించిందని చెప్పారు. కేంద్ర కమిటీ నేతలు.. ప్రభుత్వం ఎదుట లొంగుబాటుకు వారి వారి వ్యక్తిగత అభిప్రాయాలు,కారణాలు ఉన్నాయని ఆయన విశ్లేషించారు. మూడు రాష్ట్రాల పోలీసుల తోపాటు, కేంద్ర ప్రభుత్వం సైతం హిడ్మాపై ఫోకస్ పెట్టిందన్నారు. హిడ్మా అనే వ్యక్తి మావోయిస్టు పార్టీలో చాలా బలమైన నాయకుడని అభివర్ణించారు. పార్టీ కోసం ఏదైనా చేయగలిగిన సామర్థ్యం ఉన్న వ్యక్తి హిడ్మా అని ప్రొ.హరగోపాల్ స్పష్టం చేశారు. ఏదైనా లక్ష్యం నిర్దేశిస్తే పూర్తి చేయగలడనే ఒక బలమైన నమ్మకం హిడ్మాపై పార్టీలో బలంగా ఉందని తెలిపారు. ప్రభుత్వాలు టెక్నాలజీ, ఆయుధాలు, డ్రోన్లతో అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నాయన్నారు. వాటిని మావోయిస్టు పార్టీ తట్టుకోలేక పోయిందని వివరించారు. మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలని కేంద్రం నిర్ణయించింది. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులు ప్రాబల్యం ఉన్న ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, జార్ఖండ్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో భద్రతా బలగాలతో జల్లెడ పడుతోంది. దీంతో వివిధ సందర్భాల్లో జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వేలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు అగ్రనేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అలాగే వందలాది మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఏపీలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం పదుల సంఖ్యలో మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకుని రహస్య ప్రాంతాలకు తరలించి విచారిస్తున్నారు.

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమలు, మూడు ఎన్జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ-1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ-2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచు కున్నాయి. కేటగిరీ-3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి.

## ఏపీలో హై అలర్ట్!

మొదటిపేజీ తరువాయి..

హైఅలర్ట్‌లో ఉంది. ఇంటెలిజెన్స్ శాఖకు అందిన సమాచారం ప్రకారం సుమారు 60 నుంచి 70 మంది మావోయిస్టులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు ఇప్పటికే పలు ప్రాంతాల్లో దాడులు, తనిఖీలు చేపట్టి అనేక మందిని అరెస్ట్ చేశారు. ఇప్పటి వరకు విజయవాడ పరిసర ప్రాంతాల్లో32 మంది మావోయిస్టులు పట్టుబడ్డారు. ఏలూరులో మరో 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే, కాకినాడ జిల్లా కొప్పవరంలో ఇద్దరు మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, పలు జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు కనిపిస్తున్నందున ఆయా జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు.

## కేంద్రంతో కలిసి

మొదటిపేజీ తరువాయి..

వెళ్లాలలన్నదే తమ అభిమతమని అన్నారు. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదని, టోక్యో, సింగపూర్ లాంటి వాటితోనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభాయ్ మోహన్‌లాల్ దేశాయ్ పాల్గొన్నారు.

## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

వివరించారు. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు పీటర్ స్కాట్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, వైస్ చాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 21న జాతీయ రహదారుల దిగ్బంధం

మొదటిపేజీ తరువాయి..

కుటుంబానికి పార్టీ తరఫున కొంత ఆర్థిక సహాయం చేస్తాం. వెంటనే ప్రభుత్వం పంటల కొనుగోలు కోసం ఫింగర్‌ప్రిం÷-రట్ల నిబంధన, కేవలం 12 శాతం తేమ ఉండాలన్న నిబంధన, ఎకరానికి ఏడు క్వింటాల మాత్రమే కొంటామన్న నిబంధన ఇవన్నీటిని వెంటనే ఎత్తివేయాలి. కిసాన్ కపాస్ యాప్ సంబంధం లేకుండా పంట కొనుగోలు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు అని అంటే ఎందుకు ఈ రోజు అదిలాబాద్ మార్కెట్ యార్డ్‌ని బంద్ పెట్టారు. మార్కెట్ యార్డులో రైతన్నలను కలుస్తామంటే ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు కల్పించింది. చరిత్రలో ఎప్పుడు లేనంత దారుణంగా పత్తి రైతుల పరిస్థితి మారిందన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త





బుధవారం
19.11.2025


# కమ్యూనిస్టు శతజయంతి మహా సభకు ప్రజలు విశాలంగా రావాలి

## జంగల్ జమేన్" ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీపీఐ పిలుపు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 18:**

భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ నేతలు పిలుపునిచ్చారు ఈ మేరకు ప్రచార బస్సు హనుమకొండ జిల్లా పరిధిలో ఎల్కతుర్తికి చేరుకోగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు సీపీఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పోరాట చరిత్ర భూమి అరణ్యం కార్మిక రైతు హక్కుల సాధనకే అంకితమైందని 'దున్నేవారికి భూమి' వంటి నినాదాలు కోట్లాది పేదల జీవనాన్ని మార్చాయని పేర్కొన్నారు తెలంగాణలో రాజ్య హింస అన్యాయాలకు నిరంతరంగా పార్టీనే అగ్రభాగంలో నిలిచిందని నేటి రాజకీయ పరిస్థితుల్లో ప్రజల జీవించే హక్కు వినే హక్కు ప్రమాదంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఖమ్మం శతజయంతి సభ భవిష్యత్ తరాలకు పోరాటాల చరిత్రను చేరవేసే కీలక వేదికగా ఉండనుందని దళితులు, గిరిజనులు, ఆదివాసులు, ప్రజాస్వామ్యాభిమానులు విశాలంగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కలవేని శంకర్, మారుపాక అనిల్‌కుమార్, మణికంఠ రెడ్డి, పల్లె నరసింహ, కన్నం లక్ష్మీనారాయణ, నేదునూరి జ్యోతి, కర్రె బిక్షపతి, ఆదర్ శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, మద్యల ఎల్లేష్, తోట బిక్షపతి, స్థిరబోయిన కరుణాకర్, ఊట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, మర్రి శ్రీనివాస్, కామెర వెంకటరమణ, శనిగరపు రాజ్‌కుమార్, మరి విజయ్, గడ్డం రాజనర్స్, నకిర్తీ ఓదెలు, జక్కు రాజు గౌడ్, నిమ్మల మనోహర్, తండ మొండయ్య, బొంత మల్లయ్య, వేముల కృష్ణ, తులసి, రామ్ మోహన్ రెడ్డి, గడ్డం లలిత, తిరుమల తదితరులు పాల్గొన్నారు.





# మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయి పురస్కారం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం కొత్త ఢిల్లీలో పురస్కారాన్ని అందుకున్నారు. జల శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీ.ఓ.డ.బ్ల్యూ.ఆర్, ఆర్.డీ అండ్ జీ.ఆర్) 2024వ సంవత్సరానికి జాతీయ స్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాల్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కలెక్టర్ కుమార్ దీపక్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు జాతీయస్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించాయి. జల్ సంచాయి - జన్ భాగిదారి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం 5 లక్షల 20 వేల 362 పనులను పూర్తి చేసి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించింది. మొదటి కేటగిరిలో మంచిర్యాల జిల్లా అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది. కేంద్ర జలశక్తి శాఖ జాతీయ 6వ జల పురస్కారాలలో సంయుక్త విజేతలు సహా 46 విజేతలను ప్రకటించింది. ఈ పురస్కారాలను అత్యుత్తమ రాష్ట్రం, అత్యుత్తమ జిల్లా, అత్యుత్తమ గ్రామ పంచాయతీ, అత్యుత్తమ పట్టణ స్థానిక సంస్థ, అత్యుత్తమ పాఠశాల / కళాశాల, అత్యుత్తమ పరిశ్రమ, అత్యుత్తమ జల వినియోగదారు సంఘం, అత్యుత్తమ సంస్థ (పాఠశాల / కళాశాల కాకుండా) అత్యుత్తమ పౌర సంఘంతో పాటు జల రంగంలో అత్యుత్తమ వ్యక్తి అనే కేటగిరీలు ఉన్నాయి. ప్రతి పురస్కార విజేతకూ ప్రశంసపత్రం, ట్రోఫీతో పాటు కొన్ని కేటగిరీల్లో నగదు బహుమతులను అందజేశారు. జాతీయ సంపదగా పరిగణిస్తూ నీటి వనరుల్ని అభివృద్ధి చేయడం, సంరక్షించడంతో పాటు సమర్థంగా నిర్వహించడానికి అవసరమైన విధాన ప్రణాళికను సిద్ధం చేసి, ఆయా కార్యక్రమాలను అమలు పరిచే బాధ్యతను జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక కేంద్ర శాఖను ఏర్పాటు చేసి అప్పగించారు. నీటి నిర్వహణ, జల సంరక్షణల విషయంలో జాతీయ స్థాయిలో చైతన్యాన్ని పెంపొందింపచేయడానికి ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో జల శక్తి శాఖ ఒక విస్తృత ఉద్యమాన్ని కొనసాగిస్తుంది. ఈ దృష్టి కోణానికి అనుగుణంగా, ప్రజల్లో నీటి ప్రాధాన్యం గురించి అవగాహనను పెంచడానికీ, నీటిని ఉపయోగించుకోవడంలో అత్యుత్తమ పద్ధతులను అనుసరించేలా వారిని ప్రోత్సహించడానికీ జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం



(డీ.ఓ.డబ్ల్యూ.ఆర్, ఆర్.డీ అండ్ జీ.ఆర్) జాతీయ జల పురస్కారాలను ఇవ్వడాన్ని 2018లో మొదలుపెట్టింది. 2వ, 3వ, 4వ, 5వ జాతీయ జల పురస్కారాలను వరుసగా 2019, 2020, 2022, 2023 సంవత్సరాలలో అందించారు. హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ)కు చెందిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ లో 2024 అక్టోబరు 23న 2024 సంవత్సర 6వ జాతీయ జల పురస్కారాల (ఎన్‌డబ్ల్యూఏ) ప్రక్రియను ప్రారంభించగా 751 దరఖాస్తులు వచ్చాయి. న్యాయ నిర్ణేతల సంఘం దరఖాస్తుల పరిశీలన, మూల్యాంకనం పూర్తి చేశారు. ఎంపిక చేసిన దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలనను కేంద్ర జల సంఘం (సీ.డ.బ్ల్యూసీ)తో కలిసి కేంద్ర భూగర్భ జల మండలి (సీ.జీ.డబ్ల్యూ.బీ) పూర్తి చేసింది. ఈ క్షేత్ర స్థాయి నివేదికలను ఆధారం చేసుకొని, సంయుక్త విజేతలు సహా మొత్తం 46 విజేతలను 2024 సంవత్సరానికి గాను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి, జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్‌డీ అండ్ జీఆర్) కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు, తాగునీరు, పారిశుధ్య విభాగం కార్యదర్శి అశోక్ కె.కె. మీనా, జల శక్తి శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గుండె వైద్య నిపుణులు డాక్టర్ విజయ్ కుమార్ కు పుట్టినరోజు ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ మద్ది విజయ్ కుమార్ యాదవ్ జన్మదిన పురస్కరించుకొని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ మద్ది విజయకుమార్ కు మంగళవారం ఆయన ఆసుపత్రిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ దేవరకొండ లాంటి ప్రాంతంలో డాక్టర్ విజయ్ కుమార్ మద్ది సేవలు వెలకట్టలేని వని తెలిపారు. ఎందరో గుండె వైద్య రోగులకు వైద్యాన్ని అందించి ప్రాణదాతగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిపాటి సన్నీ, గుండాల వెంకట్ యాదవ్, చిలివేరు నాగరాజు , గుంటూజు రాజు , తొంగర్ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థులకు అవకాశం - సీఎండీ ఎన్.బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ శుభవార్త తెలిపారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంలో భాగంగా సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు లక్ష రూపాయల ప్రోత్సాహకం కోసం అర్హులైన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకంలో భాగంగా గతంలో మెయిన్స్ కు ఎంపికై ఇప్పటికే లక్ష రూపాయల ప్రోత్సాహకం పొందిన వాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకొనవసరం లేదని, తెలంగాణకు చెందిన ఇతర అభ్యర్థులు ఇంటర్వ్యూలకు ఎంపికైతే వారికి కూడా ప్రోత్సాహకం అందిం చనున్నట్లు పేర్కొన్నారు. కొందరు తమకు సమాచారం లేకపోవడం వల్ల తాము దరఖాస్తు చేసుకోలేదని, సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపిక కావడం జరిగిందని, తమకు ఆర్థిక ప్రోత్సాహకం అందించాలని పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేయడంతో వారికి కూడా అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడిం చారు. సంబంధిత అభ్యర్థులు తమ దరఖాస్తులను, వివరాలను ఈ నెల 21వ తేదీ లోపు హైదరాబాద్ సింగరేణి భవన్ లో అందజేయాలని అన్నారు. త్వరలో అర్హులందరికీ రెండో విడత లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర యువతకు చేయూతగా రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ప్రారంభించడం జరిగిందని గత ఏడాది



ప్రారంభించిన ఈ పథకం ద్వారా మొదటగా మెయిన్స్ కు ఎంపికైన 140 మందికి లక్ష చొప్పున కోటి నలుబై లక్షలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. వారిలో 20 మంది ఇంటర్వ్యూలకు ఎంపిక అయ్యారని బలరామ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్వ్యూలకు ఎంపికైన 20 మందికి మరో విడతగా రూ.లక్ష చొప్పున సాయం అందించగా వారిలో ఏడుగురు విజేతలుగా నిలిచారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో టాపర్గా నిలిచిన 11వ ర్యాంకర్ కూడా ఇందులో ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రిలిమ్స్ పాసైన 202 మందికి ఆర్థిక చేయూత అందించగా అందులో 43 మంది ఇంటర్వ్యూలకు ఎంపిక అయ్యారని అన్నారు.

# కోడలిని హత్య చేసిన అత్తకు జీవిత ఖైదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కోడలిని పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన అత్తకు జీవిత ఖైదు విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా పోలీసులు మంగళవారం వివరాలు వెల్లడించారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన కీర్తన అదే గ్రామానికి చెందిన పండరిని 2021 మే 26న ప్రేమ వివాహం చేసుకుంది. వివాహం తర్వాత కీర్తన అత్త అంబవ్వ ప్రేమ వివాహం ఇష్టం లేక నిరంతరం కీర్తనను తిడుతూ, కొడుతూ వేధిస్తూ ఉండేది. ఈ బాధలు భరించలేక కీర్తన, పండరి ఇద్దరు హైదరాబాద్?లో కొన్ని రోజులు పని చేస్తూ జీవనం సాగించారు. అయితే పొలం పనుల నిమిత్తం ఇద్దరిని ఇంటికి పిలిచిన అంబవ్వ 2022 జులై 17న ఉదయం 9 గంటల ప్రాంతంలో కొడుకు, భర్త పొలం పనులకు వెళ్లగా కీర్తన పొయ్యి దగ్గర కూర్చుని ఉంది. ఇదే సమయమని భావించిన అంబవ్వ కీర్తనను తిడుతూ ఇంట్లో మోటార్ సైకిల్ నుంచి పెట్రోల్? తీసుకుని కీర్తనపై చల్లి కట్టెతో నిప్పంటించి చంపడానికి ప్రయత్నించింది. మంటల్లో కాలుతున్న కీర్తన బయట ఇసుకలో పడి మంట ఆర్పివేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు వెంటనే ఆమెను బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి నుంచి నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. అక్కడికి తరలించగా చికిత్స పొందుతూ కీర్తన మృతి చెందింది. కీర్తన తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ప్రేమ వివాహం ఇష్టంలేని అంబవ్వ కుమారునికి మరో పెళ్లి చేయాలన్న దురుద్దేశంతోనే కీర్తనను హత్య చేసినట్టు విచారణలో తేలింది. సాక్ష్యాధారాలు సేకరించిన పోలీసులు కోర్టు ముందుంచగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ నిందితురాలు అంబవ్వకు జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.



# జపాన్‌లో తెలంగాణకు పెట్టుబడుల ఆహ్వానం

## 'సఫల ఆర్గానిక్' సీఈఓ డా. పైడి ఎల్లారెడ్డి కీలక భేటీలు

**నీలగిరివార్తది ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఐచిన్ ప్రేఫ్చర్ గవర్నర్ హిదెకీ ఒమురాకు రాష్ట్ర పర్యటనకు ఆహ్వానం తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రముఖ 'సఫల ఆర్గానిక్' కంపెనీ సీఈఓ డాక్టర్ పైడి ఎల్లారెడ్డి, గత వారం రోజుల జపాన్ పర్యటనలో భాగంగా, వ్యాపార, వాణిజ్య సంస్థల సీఈఓల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా, డాక్టర్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ... భారత్‌లో, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను సవివరంగా వివరించారు. ఐటీ, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి దిగ్గజ కంపెనీలు యోచిస్తున్నాయని, పెట్టుబడుల ద్వారా శాస్త్ర సాంకేతిక మరియు శ్రామిక శక్తి మార్పిడితో భారత్-జపాన్ సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.

**ప్రభుత్వ ఆహ్వానం, గౌరవం:**

అనంతరం, డాక్టర్ ఎల్లారెడ్డి ఐచిన్ ప్రేఫ్చర్ గవర్నర్ హిదెకీ ఒమురాను తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్రంలో పర్యటించాలని కోరుతూ అధికారిక ఆహ్వాన లేఖను అందజేశారు. దీనికి గవర్నర్ ఒమురా సానుకూలంగా స్పందించారు. గవర్నర్ హిదెకీ ఒమురా ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమ ప్రాంతంలో డాక్టర్ ఎల్లారెడ్డి చేస్తున్న విశేష సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. గౌరవార్థం, డాక్టర్ పైడి ఎల్లారెడ్డి గారిని అసెంబ్లీ చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి అరుదైన గౌరవాన్ని అందించారు.నగోయ

**స్టార్టప్ సెంటర్ సందర్శన:**

డాక్టర్ ఎల్లారెడ్డి తన బృందంతో కలిసి జపాన్‌లోని నగోయ రాష్ట్రంలో ఉన్న స్టార్టప్ సెంటర్‌ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...



తెలంగాణలోని టీ హబ్ సెంటర్ని కూడా జపాన్ బృందం సందర్శించాలని ఆహ్వానించారు.

**ఐచిన్ ప్రేఫ్చర్ గురించి:**

ఐచిన్ ప్రేఫ్చర్ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన టయోటా మోటార్ కంపెనీస్ ప్రధాన కార్యాలయానికి నిలయం. ఇది జపాన్ దేశంలో అత్యంత ధనిక రాష్ట్రాల్లో ఒకటిగా పరిగణించబడుతుంది.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**

అతుసుషి సవాడా (డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రేడ్ డివిజన్, ఐచి ప్రేఫ్చర్ గవర్నమెంట్ ఆఫ్ జపాన్) ఫ్యూమిహిర్ నంభు (వైస్ ఛైర్‌పర్సన్, ప్రేఫ్చర్ అసెంబ్లీ) తరో కవశీమ (ఛైర్‌పర్సన్, ఐచి ప్రేఫ్చర్ అసెంబ్లీ) కెన్జి తక్కుషిమా (ఇంటర్నేషనల్ అఫైర్స్ డివిజన్, ఐచి ప్రేఫ్చర్ గవర్నమెంట్ జపాన్)

# చిన్న జాగ్రత్తలతో ప్రమాదాలు నివారణ - సిపి అంబర్ కిషోర్ ఝా



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ప్రమాదాలను నివారించడానికి చిన్న జాగ్రత్తలు తీసుకుంటే చాలు సరిపోతుందని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా అన్నారు. రోడ్డు ప్రమాదాలకు అతివేగం, నిర్లక్ష్యం, రాంగ్ రూటులో వాహనాలు నడపడం, నిషేధిత ప్రాంతాలలో వాహనాలు నిలుపుదల, మద్యం సేవించి వాహనాలు నడపడం మాత్రమే నూటికి 90 శాతం కారణం అని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ప్రమాదాలకు గురై మృతి చెందటం, తీవ్రంగా గాయపడటం అందుకు కారణం అయినవారు శిక్ష అర్హులు కావడం మాత్రమే చర్చించడం జరుగుతుందని అన్నారు. ప్రమాదాల కారణంగా రెండు కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి కుటుంబాలకు కుటుంబాలు తీరని నష్టానికి బలి అవుతుండటం నిజం అని అన్నారు. వాహనదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అత్యవసరం అనుకుంటే తప్పు ప్రయాణం చేయవద్దు అంటూ సూచనలు చేశారు. లేని యెడల సిరియస్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు అభివృద్ధి పథంలో కొనసాగాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.హనుమకొండ లోని డీసీసీ బ్యాంక్ లో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, టీ ఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ జిల్లాలోని సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు అభివృద్ధి పథంలో కొనసాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని డీసీసీ బ్యాంక్ లోని ఆడిటోరియంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అతిథిగా టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సహకార సంఘాలు, సమాఖ్యలు కలిసి కట్టుగా ఉన్నప్పుడే సహకార వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. వ్యక్తులు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా సహకార రంగంలో ఏర్పాటైన అమూల్ విజయ ప్రస్థానం గురించి కలెక్టర్ ప్రస్తావించారు.పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి అమూల్ అనేది ఎంత పెద్ద బ్రాండ్ అనేది అందరికీ తెలుసునని, వర్గీస్ కురియన్ ప్రోత్సాహంతో 250 మంది రైతులతో అమూల్ కోఆపరేటివ్ సొసైటీ ని ఏర్పాటు చేసి ప్రారంభించారని పేర్కొన్నారు. ఈరోజు మన దేశం పాల ఉత్పత్తి ఎగుమతిలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచినట్లు తెలిపారు. సహకార సొసైటీతోనే ఈ ఘనత లభించిందన్నారు. అమూల్ వార్షిక ఆదాయం సుమారుగా 70 వేల కోట్లకు చేరిందన్నారు. సహకార రంగంలో అమూల్ ప్రముఖంగా నిలిచిందన్నారు. సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు సహకార రంగంతో అగ్రగామిగా నిలిచిన అమూల్ ను ఆదర్శంగా తీసుకోవా లన్నారు. అదేవిధంగా హనుమకొండ జిల్లాలో ముల్కనూర్ సొసైటీ, రాష్ట్రంలో ఉన్న విజయ డైరీ సహకార రంగంలో విజయవంతంగా సాగుతూ స్థిరంగా నిలబడ్డాయని అన్నారు. ఇదే విజయ పరంపరను సొసైటీలు కొనసాగించాలని ఆకాంక్షించారు. తాను కొత్తగా జిల్లాకు కలెక్టర్ గా వచ్చినప్పుడు జిల్లా సమాఖ్య, ఎఫ్ పీ ఓ లతో సమావేశం నిర్వహించి సొసైటీల పనితీరు ఎలా ఉందని, ఎలా సాగుతున్నాయని అడిగినట్లు తెలిపారు. ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తున్నట్లు వారు చెప్పారని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న అవసరాల మేరకు సొసైటీలు ఏమేమి చేయవచ్చుననే పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. యువత సృజనాత్మక ఆలోచనలు, మెలకువలను కలిగి ఉంటారని.. సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలలో జన బలం, డబ్బులు ఉన్నాయి కాబట్టి యువతను కలుపుకొంటే చాలా ప్రాజెక్టులనూ చేపట్టవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా వినూత్నంగా సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలతో పెట్రోల్ బంకులు సెరికల్చర్ యూనిట్లు, సోలార్ యూనిట్లు పెట్టిస్తున్నట్లు చెప్పారు. క్రియేటివిటీ, ఇన్నోవేషన్ కు హద్దే లేదని అన్నారు. సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు ఇదే విధంగా మున్ముందు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు సొసైటీలకు అందజేస్తామన్నారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలియ జేశారు. ఈ సందర్భంగా టీఎస్



కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ దేశంలో సహకార వ్యవస్థ విజయవంతంగా సాగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో సహకార వ్యవస్థ ఆదర్శంగా సాగుతుందన్నారు. సహకార సంఘాలు, సహకార బ్యాంకులు లాభాలబాటలో పయనిస్తున్నాయని అన్నారు. రైతులు, మహిళలు, యువత, వ్యాపారులకు వరంగల్ డీసీసీబితో పాటు రాష్ట్రంలోని మరో తొమ్మిది డీసీసీ బ్యాంక్ లు రుణాలను అందించి అభివృద్ధి కి కృషి చేస్తుందన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సహకార సంఘాలలో సభ్యత్వాలను ఇచ్చేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని అన్నారు. సహకార రంగాన్ని స్ఫూర్తిగా నిలుపుదామన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని తెలిపారు. ఈ సమావేశంలో సహకార సంఘాల సిఎండి అన్నపూర్ణ మాట్లాడుతూ కమర్షియల్ బ్యాంకుల మాదిరిగానే సహకార బ్యాంకులు విజయవంతంగా సేవలు అందించాలన్నారు. దేశ సంపదగా ఉన్న యువతను సహకార సంఘాలలో భాగస్వాములను చేసి సహకార రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ఉందన్నారు. డీసీసీబి సీఈవో వజీర్ సుల్తాన్ మాట్లాడుతూ తమ సంస్థల రుణాలతోనే పలు మహిళా సమాఖ్య లు విజయవంతంగా నడుస్తున్నాయని, స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు. వేరే రుణాలు అవసరం లేదనే మహిళా సమాఖ్యలు ఇక్కడ విజయవంతంగా నడుస్తుండడం చూశానని పేర్కొన్నారు. సహకార శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా సాగుతున్న సంఘాలు, వాటి పనితీరును జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, సహకార వారోత్సవాల గురించి కెటిసీ ప్రిన్సిపల్ యాకుబ్ నాయక్ వివరించారు. పలు మహిళా సమాఖ్యల ప్రతినిధులు ఏవిధంగా విజయవంతంగా సాగుతున్న విధానం గురించి వివరించారు. వివిధ రంగాల్లో కనపరిచిన సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డిజిఎం చంద్రశేఖర్, హనుమకొండ డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, ఇతర అధికారులతో పాటు వివిధ సహకార సంఘాలు, మహిళా సమాఖ్యల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

**5,000 వేలు హార్దిక సహాయం అందించిన రాము చౌహాన్**

**దేవరకొండ నీలగిరి వార్త**



తేల్దేవరపల్లి గ్రామానికి చెందిన సపవట్ వశ నాయక్ కుమారుడు వినోద్ కుమార్ ( 25 )ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన వినోద్ కుమార్ కు భార్య ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ తెల్దేవరపల్లి గ్రామానికి చేరుకొని వినోద్ కుమార్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి తనవంతుగా అంత్యక్రియల కోసం 5,000 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు .ఈ కార్యక్రమంలో చందు నాయక్ ,మహా లక్ష్మయ్య, పాపా నాయక్, పీక్య నాయక్ ,టైలర్ శీను, తదితరులు పాల్గొన్నారు.

# మిరియాల అశోక్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 20వేల రూపాయల విలువగల కుర్చీలు టేబుళ్లు అందజేత

**నీలగిరి వార్త**

పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం అశోక్ సేవా ట్రస్ట్ పనిచేస్తుందని అశోక్ సేవా ట్రస్ట్ ఫౌండర్ మిరియాల అశోక్ అన్నారు. చందంపేట మండలంలోని చిత్రియాల జిల్లా పరిషత్ హై స్కూల్లో అశోక్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 20వేల విలువగల రెండు టేబుల్స్ కుర్చీలను మంగళవారం పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామలింగయ్య, వారిని శాలువాతో ఘనంగా సన్మానించి వారి దాతృత్వాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా వారి కుమార్తె మిరియాల సుదీప్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిరియాల సందీప్ ,మాజీ సూపరింటెంట్ తాడిశెట్టి సుదర్శన్, సీనియర్ ఉపాధ్యాయులు ఇస్లావత్ మల్లేష్ నాయక్ ,గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు నీట్, జేఈఈ, ఎంసెట్ శిక్షణ ఇవ్వాలి

**జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి.హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో స్టెమ్-60 మాదిరిగా ప్రభుత్వ కళాశాలలు, గురుకుల విద్యా సంస్థల్లో నీట్, ఎంసెట్ శిక్షణకు కోచింగ్ ఇచ్చే అంశం పై అధికారులతో కలెక్టర్ సమావేశం.ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను నీట్, జేఈఈ, ఎంసెట్, తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచే విధంగా కోచింగ్ ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్, సాంఘిక సంక్షేమ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ విద్యాలయాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయే విద్యాసంస్థల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో నీట్, జేఈఈ, ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్, విద్యార్థుల ఎంపికకు ఎలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్లో టెస్టులను నిర్వహిస్తున్నారా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసముద్రంలో గిరిజన విద్యార్థులకు స్టెమ్ -60 అనే కార్యక్రమంతో నీట్, ఎంసెట్, జెఈఈ కోచింగ్ ఇస్తున్నారని, ఇదే తరహాలో ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల జూనియర్ కళాశాలల్లోనూ



కోచింగ్ ను నిర్వహించాలన్నారు. ఇందుకు విద్యార్థుల ఎంపికకు సంబంధించి మూడు విడతలుగా పరీక్షలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నీట్, ఎంసెట్, జేఈఈ,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించేలా కృషి చేయాలన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, కేజీబీవీ, టిఎస్ఆర్జెసి, మైనారిటీ, మోడల్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు కోచింగ్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్వో వై.వి. గణేష్, డీటీడబ్ల్యూవో ప్రేమ కళ, బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, వివిధ గురుకులాల ఆర్సిఓలు, అధికారులు పాల్గొన్నారు.

# కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షునిగా కుండె వెంకటేష్

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 18:**

తెలంగాణ రాష్ట్ర కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షునిగా గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన కుండే వెంకటేశ్ ను ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ఉప్పల్ పోచమ్మ దేవాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర కమిటీ సమావేశంలో అన్ని జిల్లాల నాయకుల సమక్షంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా గొరిగె నర్సింహా,కౌడే పోచయ్య, నోముల ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా కొల్లు రమేష్,కొత్తూరి చంద్రమౌళి,మీస సత్యనారాయణ, ఎల్లమ్మల కృష్ణ రాజు, ప్రధాన కార్యదర్శి గా గౌడ రాజ్ కుమార్,కార్యనిర్వాహక అధ్యక్షులుగా కానుగంటి వెంకటేష్,కోశాధికారి గా రావుల ఐలయ్య,మందుల సైదులు, కురుమ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీకాంత్, అశోక్, మరి కొంతమందిని కమిటీ ఎన్నుకున్నారు. కురుమల అభివృద్దే లక్ష్యంగా, వారి సమస్యల పరిష్కారం కోసం యువ చైతన్య సమితి పనిచేస్తుందని ఈసందర్భంగా తెలిపారు. స్థానిక సంస్థ గత ఎన్నికల్లో కురుమలు గెలిచి సత్తా చాటాలని పిలుపునిచ్చారు.



# భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన దిశా కమిటీ సమావేశం.పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ శాఖల అధికారులు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ ఛైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ కమిటీ సమావేశం డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ, దిశా కమిటీ ఛైర్మన్ డా.కడియం కావ్య మాట్లాడుతూ, జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా విద్యా హబ్ గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైద్య సేవలపై సమీక్షించిన ఛైర్మన్ 45 శాతం ఆపరేషన్లు, 55 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్, కాన్సర్ స్క్రీనింగ్ పకడ్బందీగా జరగాలని స్పష్టం చేశారు. వ్యాధులు గుర్తించిన వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మలేరియా సోకకుండా ముందస్తు పరీక్షలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉన్నందుకు వైద్య సేవలను అభినందించారు డయాలసిస్ సేవలు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులోకి తేవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని, జాప్యం వల్ల నిధులు వాపసు వెళ్లే అవకాశం ఉందని, 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్థల సమస్య ఉందని తెలుపగా ఎందుకు జాప్యం జరుగుతోందని ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. భూపాలపల్లి ప్రాంతం బాగా అభివృద్ధి కావాలని పథకాలు అన్ని అమలు అయ్యేలా చూస్తున్నామని పర్యవేక్షణ లోపం వల్ల జాప్యం జరుగుతోందని అన్నారు. చిన్నారులకు ఆర్టిజం పరీక్షలు నిర్వహిచాలని, అంగన్ వాడి సిబ్బందికి అవగహన కల్పించాలని సూచించారు.జిల్లాలో 431 పాఠశాల లున్నాయని, 14208 విద్యార్థులున్నారని తెలిపారు. పిఎం శ్రీ 8 పాఠశాలలు ఉన్నాయని, నూతనంగా ఒక పాఠశాలకు ప్రతి పాదనలు పంపినట్లు తెలిపారు. పిఎం శ్రీ వివరాలు నోట్స్ లో పెట్టాలని తెలిపారు. 12 భవిత కేంద్రాల్లో 60 మంది విద్యార్థులు ఉన్నారని డీఈఓ




చెప్పిన సమాచారం మేరకు ఎలాంటి సేవలు అందిస్తున్నారని ఎంపీ ప్రశ్నించారు. డీఈఓ సమగ్ర సమాచారం అందించక పోవడంతో ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సారి సమగ్ర సమాచారంతో రావాలన సూచించారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కెజిబివి పాఠశాలల్లో స్వీయ రక్షణ, యోగా, ఆరోగ్య పరీక్షలు, రక్త హీనత ఉన్నవాళ్లను గుర్తించి వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటిస్తున్నారా, ఆకస్మిక తనిఖీలు చేయాలని తెలిపారు. మైనింగ్ ఇక్కడ జరుగుతుంది, సీఎస్ ఆర్ నిధులు ఇతర ప్రాంతాలకు ఇస్తున్నారు, ఎందుకు అలా జరుగుతుంది, మీకు ఎలాంటి పవర్స్ ఉండవా అంటూ మైనింగ్ అధికారిని ఎంపీ ప్రశ్నించారు. సింగరేణి, జెన్ కో సీఎస్ఆర్ నిధులు ఇవ్వకపోతే ఎలా? ఇది సులభంగా వదిలే విషయం కాదని, పిర్యాదు చేస్తే ఎలా వుంటదో చెప్పండి అని అన్నారు. సింగరేణి అధికారులు సమావేశానికి ఎందుకు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య భూపాలపల్లిలో రైల్వే లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, బొగ్గు రవాణా వల్ల రహదారులు పాడవు తున్నాయని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంథాల య సంస్థ ఛైర్మన్ రాజబాబు, డిఆర్డీఓ బాలకృష్ణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాధకద్రవ్యాల కు దూరంగా ఉండాలి- ఏస్ఐ సంజీవ రెడ్డి

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 18:**






యువత డ్రగ్స్ మత్తు మాధకద్రవ్యాల కు దూరంగా ఉండాలని ఎస్ఐ ఎం. సంజీవ రెడ్డి అన్నారు.మాధకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రం లోని విద్యాదాయిని పాఠ శాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతూ మాధ కద్రవ్యాల వాడకంతో మానసిక శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని కూడా జరిగే అవకాశముందన్నారు. గ్రామాల్లో ఎవ రైనా డ్రగ్స్ మాధకద్రవ్యాలు వినియోగిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మాదకద్రవ్యాలు రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ ఆంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ భారతి ద్వారా వచ్చిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని తెలిపిన

## అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం కోట్ పల్లి తహసిల్దార్ కార్యాలయంసందర్శించారు. భూ భారతి ద్వారా వచ్చిన దరఖాస్తు లను పూర్తి స్థాయి లో పరిష్కరించాలని,భూ సమస్యల దరఖా స్తుల నుపరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరి ంచాల్సి ఉంటుందని అన్నారు. రెవెన్యూ అధికారులు, సిబ్బందితో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సమావేశమై భూభారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ చంద్ర కిరణ్,తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు



# ఏ సిఆర్ భృంగి జూనియర్ కళాశాల లో ఉల్లాసంగా ప్రేషస్ డే వేడుకలో

## - పాల్గొన్న డా ఏ చంద్రప్రియ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ సందర్భంగా డా. ఏ చంద్రప్రీయ మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్న ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని సమయాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థులు నీట్ జేఈఈ లలో మంచి ర్యాంకుల సాధనే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు మాజీమంత్రి డా, ఏ చంద్రశేఖర్ ఎల్లవేళలా తోడుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శివప్రసాద్, కుమారస్వామి, మహేందర్ రెడ్డి, రమాదేవి, శ్రీశైలం, స్వర్ణలత,శ్రీనివాస్, రహిమా, సుష్మిత, సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఒంగూరు శ్రీనివాస్ యాదవ్ స్వగృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం

## పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒంగూరు శ్రీనివాస్ యాదవ్ వంగూరు శివ యాదవ్, కృష్ణ యాదవ్, కుటుంబ సభ్యులు తన స్వగృహంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణ కృపా కటాక్షాలు అందరి పైన ఉండాలని అన్నారు. అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగిందని ఈ కార్యక్రమాన్ని కనులారా ఆనందించడం జరిగిందని అన్నారు పూజా కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని మహేష్ యాదవ్, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, పాములేటి యాదవ్, వంశి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంఘం శేరిలింగంపల్లి మండలం అధ్యక్షులు మాధవరావు, శ్రీనివాస్ యాదవ్, మహేష్ గౌడ్, ఒంగూరు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కరుణాకటాక్షాలు పొందినారు.



# పగిడిమర్రి ప్రభావతమ్మ మృతి బాధాకరం

## భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన పగిడిమర్రి చంద్రమౌళి సతీమణి పగిడిమర్రి ప్రభావతమ్మ మృతి బాధాకరమని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ అన్నారు. సోమవారం రాత్రి ఆమె మృతి చెందిగా బుధవారం ఆయన ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చందు, మహా లక్ష్మయ్య ,రాజేష్ ,తదితరులు ఉన్నారు.



# మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోని

## సమాజానికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మత్తుపదార్థాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోరాదని తెలిపిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం అనంత గిరిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రేసిడెన్షియల్ (బాలుర) పాఠశాల , కళాశాల నందు శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాద కద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన (నషా ముక్త్ భారత్ ) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ మత్తు పదార్థాలు సేవించరాదని, పిల్లలు పెద్దలు ఈ విషయంలో బాధ్యతగా ఉండాలని, ఆయన పేర్కొన్నారు.మత్తు పదార్థాలు వాడటం వలన గుండె జబ్బులు అన్ని అవయవాలు పాడవటానికి కార ణమవుతాయని, ప్రపంచం మిమ్మల్ని ఆరోగ్యవంతులుగా చూడాలన్న మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని ఆయన అన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్న, తీసుకున్నట్లు కనిపించిన సమా చారం ఇవ్వాలన్నారు. నిషేధిత పదా ర్థాలను తీసుకోవడం తప్పు ,జీవితం బాగుండాలంటే కష్టపడి చదువుకోవాలని, చదువు వదిలేసి మత్తుకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులకు గురికావలసి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, అందువల్ల క్రమ శిక్షణతో, ఓపికగా చదువుకోవాలని, మం చి పౌరులుగా ఎదగాలని, చదువుతోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉందని అన్నారు.జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ నిషా యుక్త భారత్కార్యక్రమము పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, రాష్ట్రయువత డ్రగ్స్ రహి త రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆరో



గ్యంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఎవరైనా ఏమైనా పదార్థాలు ఇచ్చినచో తీసుకోకూడదని, ఈ విషయాన్ని వారి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు మరి యు ప్రధాన ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. దేశ భవి ష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని, యువత చెడు అలవాట్లకు గురి కాకూ డదని బానిస కావద్దని పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా డ్రగ్స్ కహిత జీవన శైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడ కుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలుయ చేస్తా నని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణా ప్రభుత్వ సంకల్పం లో భాగస్వామిని అవుతానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, కళా శాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరసింహారావు , సిబంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో కలసి బస్తిలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మంగళవారం నాడు కొండాపూర్ డివిజన్ పరిధిలోని, ప్రేమ్ నగర్ ఏ బ్లాకులోని డంపింగ్ ప్రాంతంలో స్థానిక నాయకులు, అధికారులతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా స్థానికంగా నెల కొన్న పలు సమస్యలు గూర్చి స్థాని కులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని వీధులలో పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కావాల్సిన చర్యలు తీసుకోని త్వరితగతిన పనులు పూర్తి చెయ్యాలని సంబంధిత జలమండలి అధికారి సందీప్ ని ఆదేశించటం జరిగింది. కొన్ని చోట్ల మంచినీటి సప్లై తక్కువగా రావటం వంటి పిర్యాదులు గుర్తించి, వాటర్ సప్లై లైన్లను క్లియర్ చేయించి, వీలైనంత వరకు నీటి కొరత రాకుండా చూడాలని అధికారులు కోరటం జరిగింది. వాటర్ సప్లై చేసే క్రిం ది స్థాయిలో పని చేస్తున్న కొందమంది సిబ్బంది పై వస్తున్న పిర్యాదులు పట్ల అప్రమత్తతో ఉంటూ, వారికీ సరైన అవగాహన, శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. అలాగే డంపింగ్ ప్రాం తంలో అవసరం ఉన్న వీధి దీపాల స్థం బాల పనులను వెంటనే పూర్తి చెయ్యాలని, ఒక స్థంబానికి మరొక స్థంబానికి కనీస దూరం పాటిస్తూ, ఎక్కడ కూడా కేబుల్స్ క్రిందకి వేలాడకుండా చర్యలు తీసుకో వాలని మున్సిపల్ ఎలక్ట్రికల్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అధికారిని నికిత కి ఆదేశాలు ఇవ్వటం జరిగింది. వీధి దీపాలు వెలగటం లేదని పిర్యాదులు ఎక్కువ రావ టం పట్ల దృష్టి సారించి, సిబ్బందిని సమ న్వయం చేసుకొని వీధి దీపాల సమస్యలు



త్వరితగతిన పరిష్కారించే విధంగా చర్యలు ఉండాలని ఆదేశించారు.ఈ బస్తీ పాద యాత్రలో కార్పొరేటర్ హమీద్ పటేల్ గారితో బాటుగా వాటర్ మేనేజర్ సందీప్, ఇంచార్జి శ్రీకాంత్, మున్సిపల్ ఎలక్ట్రికల్ శాఖ ఎఈ నిఖిత, అసిస్టెంట్ చిరంజీవి, ఇంజనీరింగ్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ రవి, స్థానిక నాయకులు ఇమామ్, సలీం, ఖదీర్, ఇంతియాజ్, షాదిక్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల పునరుద్ధరణ కి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, హైడ్రా లకీ మద్దతు గా మానవ హారం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ, పరిరక్షణ కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో తమ్మిడి కుంట వద్ద విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి మానవ హారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ , టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , నాయకులు వంశీ, గోకినేపల్లి రమేష్, ప్రవీణ్ , రత్నచారి, సంజయ్, నందు, కిశోర్, రాజేష్, రాము, గురువులు, రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# దేవరకొండ పురపాలక సంఘం నషా ముక్త్ భారత్

**దేవరకొండ నీలగిరి వార్త**

అభియాన్ ప్రతిజ్ఞ లో భాగంగా దేవరకొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో మరియు మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ అధికారులు మరియు సిబ్బంది తో మాదకద్రవ్య రహిత సమాజం కొరకు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ మాట్లడుతూ యువత శక్తి సమాజం దేశం అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందువల్ల, పెద్ద సంఖ్యలో యువత మాదకద్రవ్య రహిత భారతదేశ ప్రచారంలో పాల్గొనడం చాలా అవసరం అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, మున్సిపల్ మేనేజర్ అర్చన,సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సక్రు నాయక్, మున్సిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విధ్యార్థ , పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.




# ముఫ్తి జావీద్ హుస్సేన్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికరం

## ఈద్గా కమిటీ దేవరకొండ

**దేవరకొండ నీలగిరి వార్త**

జమియత్ ఉలేమా నేత, ముస్లిం మత పెద్దలు, ప్రముఖులు ముఫ్తి జావీద్ హుస్సేన్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని గురి చేసిందని, వారు సమాజానికి అందించిన సేవలు మరువలేనివని దేవరకొండ ఈద్గా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీముద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు ముఫ్తి జావీద్ హుస్సేన్ ఎనలేని సేవలందించారని, అందరితో ఆప్యాయంగా ఉంటూ తెలంగాణ, కర్ణాటక, ఏపీ రాష్ట్ర లలో తనదైన శైలి లో సేవలందించారని, ఆయన లేని లోటు తీర్చలేదని కొనియాడారు. ఆయన మరణం ముస్లిం సమాజానికి శోక సంద్రానికి గురి చేసిందని తెలిపారు. దేవరకొండ ప్రాంతం ముక్యంగా ముస్లిం సమాజం ఓ పెద్దదిక్కును కోల్పోయిందని పేర్కొన్నారు, మా అందరికి దిక్సూచిగా ఉన్న వ్యక్తి మా మధ్య లేక పోవడాన్ని తాము జిర్ణించుకోలేకపోతున్నామని, వారు లేరన్న నిజాన్ని నమ్మలేక పోతు న్నామని, భగవంతుడు వారికీ స్వర్గప్రాప్తిరస్తు కలుగజేయాలనీ ఈ సందర్భంగా కోరారు, అదేవిదంగా వారి కుటుంబ సభ్యులకు కమిటీ పక్షాన ప్రగాఢ సానుభూతిని, తెలియజేస్తూ, సంతాపన్ని వ్యక్తం చేసింది. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు మహ్మద్ సాలర్ ఖదీర్, మహ్మద్ షబ్బీర్, ఖాజా మైనొద్దీన్, మహ్మద్ సలీం, సయ్యద్ దస్తగిర్, జామిన్ అలీ, ఎస్ కె బురాన్, మహ్మద్ షకీల్, యండి ముజీబ్, జాఫర్ ఖాన్, యండి అఫ్రోజ్, సయ్యద్ అజీజ్, ఎస్ కె ఇల్యాస్ బాబా, ఎస్ కె అజ్మత్, హమీద్, యండి నజీర్, ఖైసర్, ఇస్మాయిల్, షఫీఉల్లా, మంజూర్, ఖాలేఖ్, జాకీర్, ఖాజా, బారి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జాతను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఖమ్మంలో డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం కోసం నవంబర్ 15న బాసరలో ప్రారంభమై, 24 వ తేదీన సోమవారం సూర్యాపేటకు వచ్చు జాతను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులను కోరారు. మంగళవారంలో జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో జరిగిన కార్యవర్గ సమావేశం పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మ గాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడాతూ భారత గడ్డపై వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకుని దేశ స్వాతంత్రంలో ప్రాణ త్యాగాలు చేసి, అనేక ప్రజా సంఘాలను దేశవ్యాప్తంగా నిర్మించి వారి హక్కుల కోసం ముందుండి పోరాడి సాధించుకున్న చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ నిరంకుశ నిజాం సర్కారును తరిమి కొట్టి, తెలంగాణ కోసం నాలుగు వేల మంది అమరులై,10 లక్షల ఎకరాల భూమిని పంచి, 3000 గ్రామ స్వరాజ్యాలు సాధించిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. రాజాభరణాల రద్దు, భూసంస్కరణ చట్టాలు, 18 సంవత్సరాల ఓటు హక్కు,




అందరికీ విద్య,వైద్యం కోసం పోరాటాలు చేసి సాధించుకొని, కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిందన్నారు. ఈ జాతలో జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్ రానున్నారు. వారికి ఘనమైన స్వాగతం పలికి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఎండి పాషా, రేగటి లింగయ్య, పెంద్ర కృష్ణ, దంతాల పద్మ రేఖ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధ సన్నద్ధతతో మెరుగైన ఫలితాలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరీక్షల సంసిద్ధతపై అవగాహన కల్పించిన కలెక్టర్**

వైరా, నీలగిరి వార్త నవంబర్ -18: పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. వైరా మండలం రెబ్బవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు ఎలా సంసిద్ధం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయవలసిన కార్యచరణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించే వీరులు సైతం చిన్న, చిన్న లక్ష్యాలను పెట్టుకుంటూ, వాటిని సాధించడం ద్వారా తుది లక్ష్యం చేరుకుంటారని, అదే విధంగా 10వ తరగతి విద్యార్థులు ఉన్న సమయం ప్రణాళిక ప్రకారం వినియోగించుకుంటే పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. పరీక్షల పట్ల ఎటువంటి ఒత్తిడి అవసరం లేదని, ప్రతి రోజు కొంత సమయం వాకింగ్, జాగింగ్ వంటి ఫిజికల్ యాక్టివిటీ చేయాలని అన్నారు. నిద్రాహారాలు మానేసి చదువు కోవాల్సిన అవసరం లేదని, ప్రతిరోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు బాగా నిద్రపోవాలని, విద్యార్థులు మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, బయట జంక్ ఫుడ్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని కలెక్టర్ సూచించారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నామనేది చాలా ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు.



పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. పెద్ద క్రీడాకారులు క్రీడా పోటీ రోజు మాత్రమే కాకుండా ముందు రోజులలో ఎలా ప్రాక్టీస్ చేస్తారో, విద్యార్థులు కూడా మెయిన్ పరీక్షలకు ముందు వీలైనంత మేరకు ప్రాక్టీస్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఏదో ఒక సబ్జెక్టు నుండి 4 నుంచి 5 పాఠ్యాంశాలకు సంబంధించిన పరీక్ష రాయాలని కలెక్టర్ సూచించారు. మనం ఏ సబ్జెక్టులో బలహీనంగా ఉన్నామో గమనించి, ఆ సబ్జెక్టులో మెరుగైన మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో ప్రణాళిక బద్ధంగా ప్రిపేర్ కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీవో దీక్షా రైనా, వైరా తహసీల్దారు శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత ఎన్నికలకు పోవాలి

**బీసీలకు అన్యాయం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాసన మండలి ప్రతిపక్ష నేత, స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ కాంగ్రెస్ తీరు చేస్తుంటే ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న ఓడ దిగినాక బోడ మల్లన్న అన్నట్లు ఉంది కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోంది బీసీల రిజర్వేషన్ల విషయంలో గతంలోనే కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరును కోర్ట్ లు అడ్డుకుంటాయని చెప్పాము వినిపించుకోలేదు కాంగ్రెస్ నాయకులు పెద్ద పెద్ద మాటలు చెప్పారు ఇప్పుడు పార్టీ పరంగా రిజర్వేషన్లు అంటున్నారు. అసలు బీసీలకు అన్యాయం చేస్తోందే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ఏదని అడిగితే కుల గణన చేసి బీసీ ల జనాభా తగ్గించారు బీసీలకు అన్యాయం చేసిన దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్ పార్టీ చేసిన బీసీల సర్వే లోపభూయిష్టంగా చేశారు. సర్వే సైతం తప్పుల తడక. సర్వే వివరాలు బయట పెట్టలేదు ప్రజలను ఏమార్చారు ఎన్నికల కోసమే మళ్ళీ రిజర్వేషన్ లు అంశాన్ని తెరపైకి తెచ్చారు తమిళనాడు లో బీసీ రిజర్వేషన్ లు గొప్పగా అమలు చేస్తున్నారు. వారి రిజర్వేషన్ల సాధన ఒక స్ఫూర్తి బీసీల రిజర్వేషన్ల సాధనకు తమిళనాడు ను స్ఫూర్తి గా తీసుకుందాం బీసీ రిజర్వేషన్ల ఆమోదం కోసం ప్రధాని నీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని, ఇతర నేతలను, సంఘాలను కలుపుకొని బీసీ రిజర్వేషన్, చట్టబద్ధత కోసం పోరాడుదాం అన్నాము పరిగణలోకి తీసుకోలేదు బీసీ పక్షాలకు విజ్ఞప్తి బీసీ రిజర్వేషన్ల సాధనకు పోరాడుదాం మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరా డుదాం నిన్న తెలంగాణ క్యాబినెట్ బీసీల రిజర్వేషన్‌పై పార్టీల పరంగా రిజర్వేషన్ ఇస్తామని ఎలా తీర్మానిస్తారు. కాంగ్రెస్ లోని బీసీ మంత్రులు నాడు ఏమన్నారు సీఎం ను పొగిడారు మరి ఇప్పుడు క్యాబినెట్ ఇలా ఎలా తీర్మానిస్తే ఒప్పుకుంటారు బీసీ రిజర్వేషన్‌కు చట్టబద్దత వచ్చాకే ఎన్ని కలకు పోవాలినిన్న క్యాబినెట్ 2 ఏండ్ల పాలన వారోత్సవాలు చేస్తామని అంది అవి వారోత్సవాలు కాదు తెలంగాణ ప్రజల పీడనోత్సవాలు తెలంగాణ సమాజం లో అన్ని వర్గాలు అన్యాయానికి గురయ్యాయి బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది రేవంత్ రెడ్డి ది నాలుకా తాడిమట్టా ఆయన వ్యవహార శైలి నవ్వి పోదురుగా నాకేంటి అన్నట్టు వ్యవహారిస్తున్నారు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ జయశంకర్ నాడు చెప్పారు ఉద్యమ వ్యాప్తి జరిగి పోరాటం ద్వారా పోరాటం లక్ష్యాన్ని సాధ్యం అవుతుందని అన్నారు , కేసీఆర్ జయ శంకర్ సర్ చెప్పిన సిద్ధాంతాన్ని తుచా తప్పకుండ పాటించి తెలంగాణ సాధించారు బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం తెలంగాణలోని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి. ఏకాభిప్రాయంతోనే బీసీ రిజర్వేషన్ లు సాధించాలి కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చింది, కానీ నేడు బీసీల గొంతు కాంగ్రెస్ కోస్తోంది నాడు సకల జనాల సమ్మె తరహాలో బీసీ ఉద్యమ వ్యాప్తి జరిగితేనే లక్ష్యం సాధిస్తాం కాంగ్రెస్ బీసీ నాయకులు పదవులు పోతాయని మాట్లాడడం లేదు కొండా సురేఖ బీసీ బిడ్డ పూలే విగ్రహం పగలగొడితే మళ్ళీ పున ప్రతిష్టిస్తామంటే ప్రతిష్టనించడం లేదు. బీసీ సంఘాలను ఏకం చేసి మళ్లీ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం.బీసీ బిడ్డలు ఏకం కావాలి అన్ని వర్గాలను కలుపుకొని పోవాలి.బీసీ రిజర్వేషన్ విషయంలో అన్ని వర్గాలు సహకరించాలి మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు మాట్లాడుతూమొన్న తెలంగాణ మంత్రి శ్రీహరి హనుమ కొండకు వచ్చారు 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని అని చెప్పారు.మరి నేడు ఎందుకు పార్టీ పరంగా అని ఇస్తామని చెప్పారు.కామారెడ్డి రెడ్డి సభ పెట్టి ఎందుకు చెప్పారు.గ్రామాల్లో పార్టీ పరంగా ఎన్నికలు జరగవు ఇక మీరు ఇచ్చేది ఏంది .ప్రజల ను ఎందుకు మోసం చేస్తున్నారు.పీసీసీ నాయకుడు గతంలో రేవంత్ రెడ్డి గౌడ్, బీసీ అన్నారు మరి ఇప్పుడు ఎందుకు అడగడం లేదు బీసీలను ఎందుకు అన్యాయం చేస్తున్నారు.బీసీలు అన్ని కులాలు కలుపుకొని రాజ్యాధికారం వైపు వెళ్ళాలి రాజ్యాంగ పరంగా బీసీ లకు రిజర్వేషన్ లు కల్పించాలి , వచ్చే వరకు పోరాడుతున్నాం కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ , సీనియర్ నాయకులు తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ, నయిామొద్దీన్, శోభన్, రవీందర్ రావు, మహేందర్, ఖలీల్, చాగంటి రమేష్, మహేష్, మహమూద్, రామ్మూర్తి, జానకి రాములు, దేవమ్మ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు

**జాతీయస్థాయిలో విరాజిల్లిన వరంగల్ జిల్లా ఖ్యాతి. దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు ప్రధమ స్థానం.న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన. జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మరోసారి జాతీయ వేదికపై వరంగల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. వరంగల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వం జల్ శక్తి అభియాన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో 2024-2025 సం.కు సంబంధించి "జల సంచాయ్ - జన్ భాగీదారి 1.%ూ%" అవార్డు కు దక్షిణ భారత దేశం లో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు తొలి స్థానం దక్కిన తరుణం లో మంగళ వారం డిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమం లో కేంద్ర జలశక్తి మంత్రి వర్యులు సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అవార్డు స్వీకరించారు.అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారిలో తొలి స్థానం దక్కడంతో పాటు అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యం తో నీటి సంరక్షణ పనులను జిల్లాలోని ప్రజల భాగస్వామ్యంతో 42,342 ఇంకుడు గుంతలు, 8,013 సేద్యపు కుంటలు, 260 చేప పిల్లల పెంపకం కుంటలు, మట్టి కట్టలు, రాక్ పిల్ డ్యామ్ లు, కాంటూరు కందకాలు రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, బోరు బావుల పునరుద్దరణ పనులు, ఫీడర్ కాలువలు, చెక్ డ్యామ్ లు, గ్రామాలలో బోరు బావుల వద్ద వృధా గా పోయే నీటిని భూమిలోకి



ఇంకే విధంగా రీఛార్జ్ పిట్ లతో పాటు రైతుల భూములలో డ్రిప్ ఇరిగేషన్, అటవి భూములలో కందకాలు, చిన్న ఊట కుంటలు మొదలైన నీటి సంరక్షణ పనులను చేయడం జరిగిందని ఈ నీటి సంరక్షణ పనుల వలన జిల్లాలో భూగర్భ జలాలు పెరిగాయని ఇట్టి అవార్డు తో పాటు జిల్లా కు రూ.కోటి రూపాయల నగదు కూడా దక్కిందని అన్నారు.అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రామిరెడ్డి ఉన్నారు.వరంగల్ జిల్లాకు జల సంచాయ్- జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కార్గిల్ యుద్ధ వీరుడు మాడిశెట్టి సతీష్ 25వ వర్ధంతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



కార్గిల్ యుద్ధంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రు దేశాల సైన్యాన్ని ప్రారదోలడానికి చేసిన పోరాటంలో వీర మరణం పొందిన మాడిశెట్టి సతీష్ యొక్క త్యాగం మరువరానిదని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు కీర్తిశేషులు మాడిశెట్టి సతీష్ 25వ వర్ధంతి సందర్భంగా ఉర్సు దర్గా వద్ద తన తల్లి మాడిశెట్టి సుజాత తమ్ముడు హరిలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రారంభించి బీదలకు చీరలను పంచి పెట్టినారు 25 సంవత్సరాల క్రితం కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన మాడిశెట్టి సతీష్ సామాన్య కుటుంబంలో జన్మించి తమ దేశాన్ని కాపాడడానికి శత్రువులను ముట్టబెట్టడానికి విశ్వప్రయత్నాలు చేసి వారి చేతిలో హతమైనాడని ఆయన అన్నారు. నేటి యువత దేశ రక్షణ కోసం పాటుపడాలని ఆయన కోరినారు ఈ కార్యక్రమంలో మాడిశెట్టి సుజాత మాడిశెట్టి హరిలు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్**

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం



ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపల్ పరంజ్యోతి అధ్యక్షతన మాదకద్రవ్యాల నిరోధ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మాదకద్రవ్యాల ప్రభావం అధికమైందని దానిని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వ రాష్ట్రాలు చర్యలు చేపడుతున్నాయని అందులో భాగంగానే ఈరోజు నిషాముక్త భారత్ అభియాన్ చేపడుతున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగంతో ఆరోగ్యం పాడై ఆర్థికంగా విద్యాపరంగా నష్టపోయి సమాజంలో హీనస్థితికి చేరుకుంటారని అది సమాజానికి క్యాన్సర్ వంటిదని తెలిపారు. యువత డ్రగ్స్ పారిన పడకుండా అవగాహనతో మెలగాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం ఉంటే ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 18001252523 కు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.

# మేడేపల్లి జెడ్పీ హైస్కూల్‌లో నాన్-టీచింగ్ పోస్టుల భర్తీకి నాయకుల వినతి

ముదిగొండ, నవంబర్ 18, నీలగిరి వార్త.

ముదిగొండ మండలంలోని మేడేపల్లి జెడ్పీ హైస్కూల్‌లో నాన్-టీచింగ్ పోస్టులను డిప్యూటేషన్‌పై భర్తీ చేయాలని కోరుతూ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యల ఆధ్వర్యంలో నాయకుల బృందం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మంగళవారం సాయంత్రం కలుసుకుంది. ప్రతీ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ఈ పాఠశాలలో 164 మంది విద్యార్థులు ఉన్న నేపథ్యంలో రికార్డ్ అసిస్టెంట్, అటెండర్ పోస్టులు అత్యవసరమని వారు వినతిలో పేర్కొన్నారు.కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎడవల్లి నూతన హైస్కూల్ నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను మంజూరు చేసి, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని నాయకులు కోరగా, కలెక్టర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో చెరుకుపల్లి బిక్షం, నాగార్జున, మల్లెపల్లి శంకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆబకారి ఈఎస్ కు సన్మానం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గౌడ సంఘాల జేఏసీ అధ్వర్యంలో హనుమకొండ జిల్లా ఆబ్కారి, ప్రొహిబిషన్ శాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్ ను శాలువతో మంగళవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం గీతా కార్మికుల సమస్యలపై మేమోరండం ఇవ్వడం జరిగింది. గత రెండు సంవత్సరాల నుండి రావలసిన ఎక్స్ గ్రేశాలు వెంటనే ఇవ్వాలి, తాటి చెట్టు ఎక్కే ప్రతి గీతా కార్మికులకు సభ్యతాలు వెంటనే ఇవ్వాలి, వాటితో పాటుగా సేఫ్టీ మోకులు అందించాలి , తాటి చెట్లను ఈత చెట్లను నరికే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి సొసైటీలకు ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనివ్వాలి ఇలాంటి డిమాండ్లపై అధికారులకు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టాపురం ఏకాంతం గౌడ్, తీగల లక్ష్మణ్ గౌడ్, జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, అనంతుల రమేష్ గౌడ్,హనుమకొండ జిల్లా నాయకులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, మార్కా రవీందర్ గౌడ్, శీలం కర్ణాకర్ గౌడ్, తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, చిర్రా వెంకట స్వామి గౌడ్, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, నాలం సంపత్ గౌడ్, ఆరెల్లి రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# టీచర్ గా మారిన ఖమ్మం కలెక్టర్ అనుదీప్

నీలగిరి వార్త వైరాబీ/

వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ అనుదీప్ ఆకస్మికంగా పాఠశాలను సరైన విద్యా అందిస్తున్నారా అని భోజనం వసతి సౌకర్యం మంచిగా ఉంటుందా అని మరి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పే టీచరుగా మారారు విద్యార్థుల హాజరు, భోజన వివరాలను ఉపాధ్యాయుల వద్ద తీసుకున్నారు. ,విద్యార్థుల కునాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.



# రైతుల శ్రేయస్సు దృష్ట్యా బందు విరమిస్తూ

## తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ నిర్ణయం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ సురేంద్ర మోహన్, ఐఏఎస్ , మార్కెటింగ్ అధికారులు సిసిఐ, సిఎండి లతో ఈరోజు సెక్రటేరియట్లో తెలంగాణ స్టేట్ కాటన్ అసోసియేషన్ ప్రతినిధులతో కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ ఎదుర్కొంటున్న పలు సమస్యల పై కూలంకషంగా చర్చించడం జరిగినది. %ా1,ా2,ా%3 విధానము దేశవ్యాప్తంగా ఉన్న పాలసీ రాష్ట్ర ప్రభుత్వం పంపించే ప్రతిపాదనలు, సూచనలపై వారం, పది రోజులలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇస్తూ రైతుల శ్రేయస్సు దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ తలపెట్టిన బంద్ ను విరమించుకోవాలని కోరినందునారు.పై విషయమై మంగళవారం హోటల్ మినర్వా గ్రాండ్ , హిమాయత్ నగర్, హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో ఏర్పాటుచేసిన సమావేశం నందు కూలంకషంగా చర్చించిన అనంతరం వారి హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ తలపెట్టిన"బంద్" ను విరమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.కావున కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ యజమానులందరూ చూపిన ఐకమత్యమును అభినందిస్తూ ఇక ముందు కూడా అసోసియేషన్ తీసుకునే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఇండస్ట్రీస్ ప్రయోజనాలను కాపాడుకొనుటకు సహకరించాలని కోరారు.

# గీత కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## కల్లు గీతపనివారల సంఘం ఆధ్వర్యంలో డిఆర్ఓ, ఎక్సైజ్ సూపర్డెంట్ కు వినతి.

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 18:**

కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం డిఆర్ఓకి, ఎక్సైజ్ సూపర్డెంట్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ లకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొండల సత్యనారాయణ, దుసరి శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించాల్సిన రు. 13 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, గీత వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం, ఆధునికరణ వన పెంపకానికి పది ఎకరాల భూమిని కేటాయించాలని వారు పేర్కొన్నారు.గీత వృత్తి దారులందరికీ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలన్నారు. రాష్ట్రంలోని గీత సహకార సంఘాలన్నిటికీ సహకారం అందించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలనిఅమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా నాయకులు చేబ్రోలు ఇంద్రసేన, పరికపల్లి శ్రీను, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో మాదక ద్రవ్యాల నిరోధము అవగాహన సదస్సు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

42 డివిజను బెస్తవాడ అంగన్వాడి సెంటర్ నందు ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల గురించి తల్లులకు అవగాహన కల్పించారు యువత నేడు మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్న తరుణంలో ప్రతి ఒక్క పౌరుడు పౌరురాలు మాదకద్రవ్యాల నిరోధించటములో ప్రముఖ పాత్ర పోషించాలని బాధ్యతయుతంగా ప్రవర్తించాలని తెలిపారు అనంతరం మాదకద్రవ్యాల నిరోధకము 2025 ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నజీమా ఆయాలు రాజ్యలక్ష్మి సరస్వతి ఏ ఎల్ ఎం సి కమిటీ సభ్యులు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

లింగాల ఘనపూర్ మండలం నవాబ్ పేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం దాదాపుగా పూర్తి కావడంతో ఇంటి యజమానిని అభినందించి 5వేల రూపాయలను బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో, మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.



# వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ముఖ్య ప్రకటన

## అవాస్తవ ఆరోపణలను ఖండించిన సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో గత 50 ఏళ్లుగా కొనసాగుతున్న టెండర్ ప్రక్రియపై ఇటీవల కొందరు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలను సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. మార్కెట్లో వ్యాపారులు, గుమస్తాలు, హమాలీ కార్మికుల మధ్య ఎన్నాళ్లుగానో నమ్మకంగా కొనసాగుతున్న పద్ధతిని కొందరు ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జారతి శ్రీనివాస్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ వ్యాపారులు ఏళ్ల తరబడి ఒకటిగా కలిసి టెండర్ పద్ధతిని పారదర్శకంగా అమలు చేస్తూ, వ్యాపారం సజావుగా నడిచేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మార్కెట్లో పనిచేసే గుమస్తాలు, హమాలీ కార్మికులు లేదా వ్యాపారులు అనారోగ్యంతో మరణిస్తే, వారి కుటుంబాలకు వర్తక సంఘం తరఫున ఆర్థిక సహాయం అందించడం సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అనుభవంగా చెప్పారు. ఇది రైతులకు గాని వినియోగదారులకు గాని ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా సాగుతోందని స్పష్టం చేశారు.రైతులకు న్యాయ వినియోగదారులకు సరైన రేట్లు టెండర్ రోజున రైతులు తమ పంటను మార్కెట్కు తీసుకురాగానే, ముందురోజు ఉన్న రేట్లకే కొనుగోలు చేయడం, ఎలాంటి అదనపు కమిషన్ లేకుండా చెల్లించడం వర్తక సంఘం నైతికత అని ఆయన తెలిపారు. అదే రోజున అమ్మిన రేట్లకే వినియోగదారులకు కూడా సరుకు అందించబడుతుందని పేర్కొన్నారు. అవాస్తవ ఆరోపణలు బురదజల్లే ప్రయత్నం కొంతమంది స్వప్రయోజనాల కోసం "సొసైటీ" పేరుతో కొత్తగా గుంపులు ఏర్పరచి, వర్తక సంఘంపై అబద్ధ ఆరోపణలు చేయడం బాధాకరమని శ్రీనివాస్ తెలిపారు. సంఘం సభ్యులపై వ్యక్తిగత ద్వేషంతో బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్న వారిపై త్వరలోనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు హెచ్చరించారు.రైతుల వ్యాపారులుప్రజలు కలిసి నిలవాలి మార్కెట్లో నిజాయితీగా సేవలందించిన వారికి, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు అందించిన సాయం అన్ని వర్గాల మద్దతునే పొందిందని, ఈ సంప్రదాయాన్ని కాపాడేందుకు అందరూ కలిసి నిలవాలని జారతి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. అంతిమంగా అసత్య ప్రచారం చేస్తున్న



వారు ఇప్పటికైనా పరిస్థితిని అర్థం చేసుకొని పద్ధతి మార్చుకోవాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# డ్రగ్స్ మహమ్మారీ, ర్యాగింగ్ జోలికి పోవద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

యువత మత్తు పదార్థాల జోలికి పోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ మెడికల్ విద్యార్థులకు సూచించారు. ఈ ఏడాది వరంగల్ మెడికల్ కళాశాలలో నూతంగా ప్రవేశం పొందిన యం. బి. బి.ఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంతో దేశం నలుమూలల నుండి వరంగల్ నగరంలో వైద్య విద్యను అభ్యసించేందుకు వచ్చిన విద్యార్థులకు వరంగల్ నగరం సాధంగా ఆహ్వానం పలుకుతోంది. సీపీ ముందుగా ర్యాగింగ్ అంశం పై మాట్లాడుతూ కళాశాలలో జూనియర్, సీనియర్ల మధ్య స్నేహపూర్వకమైన వుండాలని, జూనియర్లకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శకులు నిలిచి, జూనియర్ విద్యార్థుల విద్యాభివృద్ధిలో సహకారం అందించుకోవాలని. అలాకాకుండా ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడితే చట్టం తనపని తాను చేసుకుంటు పోతుందని ముఖ్యంగా ర్యాగింగ్ కు పాల్పడితే ఆరు నెల నుండి జీవిత కాలం జైలుశిక్ష పడవచ్చని. విద్యా ర్థులు ఇలాంటి చర్యలకు పాల్పడితే విద్యార్థులపై నమోదయ్యే కేసుల కారణంగా భవిష్యత్తులో ఎన్నో సమస్యలు ఎదురుకావడంతో పాటు మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోలేరని సీపీ తెలిపగా, ముఖ్యంగా విద్యార్థులకు ఇదే సమయంలో మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని. వీటి వినియోగిం వలన విద్యార్థులు తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థికపరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని. ఎవరైనా మత్తు పదార్థాలు విని యోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే కాలేజీ యాజమాన్యంకు గాని లేదా స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యం వుంచబడుతుందని సీపీ తెలిపారు. సైబర్ నేరాలపై సీపీ మాట్లాడుతూ ప్రస్తుత




రోజుల్లో నేర గాళ్ళు టెక్నాలజీ వినియోగించుకొని నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు, ఈమెయిల్ కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం వుండాలని. తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానం గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని, అలాగే పెట్టుబడులు పెట్టవద్దని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం ర్యాగింగ్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సీపీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు వాల్ పోస్టర్ల ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ వరంగల్ ఏ. ఎస్పీ శుభం నాగ్, నార్కోటిక్, సైబర్ విభాగాలకు చెందిన డి.ఎస్పీలు, రమేష్, గిరికుమార్, కె. యం. సి ప్రిన్సిపాల్ డా. సంధ్యారాణి, యం. జి. యం సూపరింటెండెంట్ డా. హరి చంద్ర రెడ్డి మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్తో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోలాహాలంగా నాయి బ్రాహ్మణుల వనసమారాధన

## మామిడితోటలో ఆట పాటలతో రోజంతా ఉల్లాసంవేలాది మంది హాజరుఅన్ని రంగాలలో ఈ ఐక్యతను చాటాలిరిటైర్డ్ డీజీపీ పూర్ణ చందర్ రావు నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 18:**

నాయి బ్రాహ్మణుల వనసమారాధన కోలాహాలంగా జరిగింది. ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సం ఘం ఐక్యవేదిక' ఆధ్వర్యంలో మంగళ వా రం నాయి బ్రాహ్మణులు వనసమా రాధన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా రిటైర్డ్ డిజిపి పూర్ణ చందర్ రావు, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దుగ్యాలా అశోక్, బీసీ జేఏసీ నాయకులు దేవరకొండ సైదులు, ఆలిండియా బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ యూనివర్సిటీ చైర్మన్ గౌడ కిరణ్ కుమార్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి నాయి బ్రాహ్మణులు



దాదాపు 5 వేల మందికి పైగా రావడం ఐకమత్యానికి నిదర్శనమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒకే వైదికపైకి తీసుకురావడం గొప్ప అనుభూతి నిచ్చిందన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పిల్లలు, మహిళలు, యువత పాటలు, ఆటలు, కేరింతలతో సరదాగా గడిపే ఈ మధుర క్షణాలు తమ తరాల వారసులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణులు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, సేవా రంగాల్లో ఐకమత్యంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అనాదిగా కులవృత్తితో సమాజ సేవా కార్యక్రమాల్లో ఉంటున్నప్పటికీ అవకాశం ఉన్నంత వరకు రాజకీయ నాయకులుగా, పాలకులుగా ఎదిగినప్పుడే నాయి బ్రాహ్మణ సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ వనసమారాధనలో ఉద్యోగస్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్థులు, వృత్తి దారులు, చిన్నా పెద్దా తారతమ్యం లేకండా ఆడి పాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందని, ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యంగా ఉండటం వలన ఈ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదికవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీశ్, సంఘం జిల్లా అధ్యక్షులు నంద్యాల నర్సింహారావు, జిల్లా సెక్రటరీ రావులపాటి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిపాక బాబురావు, కుదురుపాటి వెంకటేశ్వర రావు, దుర్గయ్య, చాగంటిపాటి వాసు, సూత్రపు రాంబాబు, రాచమళ్ళ అభి, గుండ్లపల్లి శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి సురభి సైదులు, నగర గౌరవ అధ్యక్షులు నంద్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# కశ్మీర్ టు కన్యాకుమారి సైక్లింగ్ రైడ్ 4000 కి మీ

## 16 రోజుల లో పూర్తి చేసి చేసిన మన వరంగల్ వాసులు నాగరాజు జిల్లా ఫైర్ అధికారి ములుగు,

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రామారావు ప్రయివేట్ ఉద్యోగి లకు మన ట్రైసిటీ రైడర్స్, వరంగల్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారు. వీరు నవంబర్ 1 వ తేదీన శ్రీనగర్ మొదలై నవంబర్ 16 వ తేదీన కన్యాకుమారి చేరు కున్నారు. ఆసియా లో అతి కష్టమైన మరియు పెద్దది ఈ సైక్లింగ్ రూట్. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఫిట్ ఇండియాలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫర్స్ అండ్ స్పోర్ట్స్ వారు ఇండియా లో మొట్ట మొదటిసారిగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైక్లింగ్ ఎక్స్పెడేషన్. ఇండియా 31 స్టేట్స్ నుంచి దాదాపు 3000 వేల మంది సైక్లిస్ట్ అప్లై చేసుకోగా 150 మందిని ఎంపిక చేశారు. ఈ రైడ్ ఆర్గనైజ్డ్ డేర్ 2 గేర్ వారు రోజుకు దాదాపు 250 కి మీ దూరం ప్రయాణించే విధంగా ప్లాన్ చేశారు .ఈ సాహసం గురించి వారి మాటల్లో కాశ్మీర్ నుంచి ప్రయాణం మొదలు జమ్మూ చేరుకోవడం కాశ్మీర్ అందాలు అదొక అందమైన అనుభూతిని కలిగిస్తుంది. జమ్మూ, దొహ్రా,ఢిల్లీ కి మూడవ రోజు చేరుకొని మరుసటి రోజు గేట్ వే ఆఫ్ ఇండియాగా మీదుగా పింక్ సిటీ జైపూర్ చేరుకొని అక్కడి పింక్ సిటీ అందాలు, వారి వేష ధారణ చూస్తూ ఉదయపూర్ నుండి గోద్రా చేరుకొని మరుసటి రోజు " సర్దార్ వల్లభాయ్ పటేల్ నీ సందర్శించడం జరిగింది. అక్కడి నుండి ధోలే, బీడ్ నుంచి మహారాష్ట్ర సోలాపూర్ అక్కడి నుండి కర్ణాటక ఇల్కల్ , సిరా, తమిళనాడు లోని ధర్మపురి, దిండిగల్ నుండి గమ్యస్థానం కన్యాకుమారి చేరు కోవడం జరిగింది.ఈ అవకాశం కల్పిం చిన కేంద్రప్రభుత్వానికి ధన్యవాదములు.అలాగే మమ్మల్ని ప్రోత్సహించిన వరంగల్ ట్రైసిటీ సైక్లిస్టులు చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, గోపి, జయరాజు, విద్యాసా గర్లు మరియు ఇతర మిత్రులకు ధన్య వాదములు.



# గూడూరుపాడు అభివృద్ధికి 8.50 కోట్లు మంజూరు

**బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, ఆరోగ్య ఉపకేంద్రంతో గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం**
**అర్హులందరికీ మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లు మంత్రి పొంగులేటి**

ఖమ్మం రూరల్, నీలగిరి వార్త నవంబర్ 18:

గూడూరుపాడు గ్రామ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో ?8 కోట్లు 50 లక్షలు విడుదల చేసిందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడులో పలు అభివృద్ధి పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి మాట్లాడుతూ గూడూరుపాడు ఆకేరు మార్గా నికి 1.10 కోట్లు, ఎం.వి. పాలెంగూ దూరుపాడు రహదారి నుండి చెరువు అలుగు వరకు ?3.30 కోట్లు, గూడూరుపాడు%–%గొర్లపాడు రహదారికి ?2.97 కోట్లు మంజూరు చేసి బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ?35 లక్షలు, ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి ?21 లక్షలు, త్రాగునీటి సదుపాయాలకు ?7 లక్షలు కేటాయించామని చెప్పారు."ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గూడూరు పాడు గ్రామ అభివృద్ధి ఏ కోణంలోనూ వెనుకబడకుండా చర్యలు తీసుకున్నాం. గ్రామాభివృద్ధి కోసం మొత్తం ?8.50 కోట్లు విడుదలయ్యాయి. స్థానికుల డిమాండ్ మేరకు కోల్డ్ స్టోరేజ్ రహదారిని కూడా ఆమోదం తెలుపుతున్నాం" అని మంత్రి పేర్కొన్నారు. పేదలకు ఇండ్లు ఇవ్వాలన్న ఆలోచన గత పాలకులకు లేదు. అయితే ఇందిరమ్మ ప్రభుత్వం తొలి విడతలోనే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేసింది. గూడూరుపాడులో ఇప్పటికే 17 ఇందిరమ్మ ఇండ్లు ఆమోదం పొందాయి. రాబోయే మూడు విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లను తప్పక అందిస్తాం" అని అన్నారు. రైతు భరోసా కార్యక్రమం ద్వారా కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. సన్న వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు ?500 బోనస్



అందిస్తున్నాం. రైతును రాజు చేయడం మా ప్రభుత్వ లక్ష్యం" అని తెలిపారు. గురుకులాల్లో 40% డైట్ చార్జీలు, 200% కాస్మొటిక్స్ చార్జీల పెంపు చేపట్టామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ, రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల రేషన్ కార్డుల విడుదల జరిగిందని గుర్తుచేశారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. సంక్షేమం%–%అభివృద్ధి అనే రెండు రెక్కలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నాం. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా" అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ నరసింహారావు, ఆర్అండ్‌బి ఎస్‌ఈ యాకోబు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఆలయాల అభివృద్ధికి గ్రామప్రజలు ముందుకు రావాలి,

## దూప దీపం అర్చనలు నోచుకోని దేవాలయాలకి నిత్య పూజలు.

**ఆచార్య సేవగా భగవత్ భాగవత సేవ శ్రీశ్రీశ్రీశ్రీ చిన జీయర్ స్వామి వారి పిలుపు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం రోజున స్థానిక నల్లబెల్లి గ్రామం మండలం పరిధి ఆలయాల సందర్శన, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానూజ చిన జీయర్ స్వామి వారి మంగళషాషనాలతో నల్లబెల్లి మండల పరిధి ఇటిక్యాలపల్లి పల్లె శ్రీ రామాంజనేయ స్వామి ఆలయం, నల్లబెల్లి గ్రామం శ్రీ సీతా రామాలయం, భూపతి మల్లంపల్లి శ్రీ కోదండరామ సహిత రామలింగేశ్వరాలయం అతి పురాతణమైన, ఎన్టీఆర్ కాలనీ మాడెలయ్య శివాలయం సందర్శిచి అక్కడ నిత్య దూప దీప నైవేద్య నిమిత్తం ఆలయాల పర్యవేక్షణ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు. రాధాకృష్ణ వారి సారధ్యంలో వికాస తరంగిణి నర్సంపేట శాఖ కొ ఆర్డినేటర్స్ కార్యవర్గ సభ్యులు మహిళలు ప్రాంత ప్రజలతో దేవాలయాలకు హాజరైనారు, భక్తితో ఆలయ దర్శనం నిత్య పూజాదికలు మూల వీరాట్టుకు జరగాలని అధ్యక్షులు ఎంవీ. కృష్ణారావు చెప్పారు కార్యదర్శి రంగనాధ స్వామి ఆలయానికి ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసుకోవాలని నిధులు సమాకూరుతాయని క్యాన్సర్ పై కూడా అవగాహన కూడా కల్పించారు, కోశాధికారి. ఎం. రేణుక ప్రార్ధన గీతాన్ని అందరిచే చెప్పిచారు, కుగ్రామాల్లోని ఆలయాలు నిత్య దూప దీపం ఇస్తే మన కుటుంబాలు కూడా వెలుగుతూ ఉంటాయని గ్రామస్థులను ప్రజలకు వికాస తరంగిణి వారిచే మార్పు చేశారు, అక్కడి ప్రజలు, కమిటీ ధర్మకర్త సభ్యులు సమావేశం ఎర్పాటు చేసుకొని అభివృద్ధి చేస్తమని వాగ్దాణం చేశారు, మీరు వచ్చి మమ్మల్ని చైతన్యం చేశారణి మన గుడి మన దేవుడి కి నిత్య దీపారాధనికి మా యొక్క సేవలు ఉంటాయని ఒక ట్రస్ట్ ఏర్పటు చేసుకుంటామణి మహిళలు శ్రీమతి శ్రీ బైరెడ్డి.లలిత భూపతి మల్లంపల్లి ఆలయ వృద్ధికి జీర్ణోద్ధారణకు మా వంతు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని చెప్పారు, ఆలయాల్లో నూతన శోభ కుగ్రామాల్లో దీప హారతి నిత్య పూజలు జరిగేలా మీరంతా ప్రేరణ కల్పించారని వికాస తరంగిణి సభ్యుల సేవలు శ్రీమతి లలిత వెంకటరమణా రెడ్డి కొనియాడారు, కార్యక్రమంలో భక్తులు మహిళలు పాల్గొని సుసంపన్నం చేశారు, వికాస తరంగిణి అధ్యక్షులు ఎంవీ. కృష్ణ రావు, నీలా శ్రీనివాస్, పూజా సమాగ్రి నిత్య దీపారాధనకు అందజేశారు, దాస్యం.రంగనాధస్వామి ప్రార్ధన గీతాన్ని రేణుక, సంధ్య, అందరిచే చెప్పించారు, అర్చక స్వామి కి శాలువా పూజాసామగ్రి అందీచారు, కార్యక్రమం లో అర్చకులు కొండా.కృష్ణ మూర్తి, భార్గపు శ్రీనివాస్ శర్మ, కరుణ, శ్రీనివాస లక్ష్మీ నారాయణ, నీలా శ్రీనివాస్, తిరుక్కొవేల, పిట్టల సురే



ందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు,

# గంజాయిని కుక్కటివేళ్లతో పెకిలించాలి

**గంజాయి, డ్రగ్స్ పై పోలీసులు ఉక్కపాదం మోపాలి.**
**ఈ దేశ సంపద అయిన యువతను పెడదారి పట్టిస్తున్న గంజాయి మహమ్మారిని అరికట్టాలి.**
**అవి విక్రయించే వారిని కఠినంగా శిక్షించాలి. -స్కూల్స్, కాలేజీ విద్యార్థులకు అవగాహన కల్పించాలి.**
**తల్లిదండ్రులను అప్రమత్తం చేయాలి.**
**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

యువతకు మత్తు పదార్థాల జోలికి పోవద్దని సూచన వరంగల్ నగరంలో యువత విచ్చలవిడిగా మత్తు పదార్థలకు అలవాటు పడుతున్నారని ఈరోజు వరంగల్ ఎసిపి కి మెమోరండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గంజాయి మత్తులో ఎంజాయ్ చేయొద్దు, జీవితాన్ని నరకం చేసుకోవొద్దు" అని యువతకు హితవు పలికారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకోవాలి. తల్లి దండ్రుల శ్రమను వృథా చేయకూడదని, ఉన్నత విద్య సాధించి జీవితంలో ఎదగాలి" అని పిలుపునిచ్చారు. గంజాయి సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులకు ఇదే సమయంలో మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని, వీటి వినియోగిం వలన విద్యార్థులు తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థిక పరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని, యువత గంజాయికి బానిసై, మత్తులో కుటుంబ సభ్యులను కూడా గుర్తించలేనంతగా ప్రవర్తిస్తున్నారు. త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశతో యువత తప్పుడు మార్గాన్ని ఎంచుకొని, క్రిమినల్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎసిపి గారు స్పందించి త్వరితగత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మార్తనేని ధర్మారావు, మాజీ మేయర్ డా. టి. రాజేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్.



# నగరాన్ని డ్రగ్ రహితం గా మార్చడానికి సమన్వయం తో పనిచేయాలి

**నగర మేయర్ గుండు సుధారాణి.**
**నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో పాల్గొన్న మేయర్.**
**మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం గా కే ఎం సి నుండి బల్దియా ప్రధాన కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరాన్ని డ్రగ్ రహితం గా మార్చడానికి సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.నషా ముక్త్ భారత అభియాన్ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాల నుండి జీ డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం వరకు బల్దియా అధికారులు, సిబ్బంది, కార్మికులు వివిధ కార్మిక సంఘాలు కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన అనంతరం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను నిర్మూలించడానికి దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా మాదక ద్రవ్య రహిత సమాజంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని డ్రగ్ రహితంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అనేక చర్యలను తీసుకుంటూ ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. కేవలం ప్రభుత్వ బాధ్యతే కాకుండా సమాజం కూడా బాధ్యతగా తీసుకోవాలని, ప్రజలు భాగస్వామ్యంతోనే డ్రగ్ రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని, ఇలాంటి ర్యాలీ లను నగర వ్యాప్తంగా చేపట్టాలని, నగరంలో ఎక్కడ డ్రగ్స్ అమ్మిన



సేవించిన పోలీసు సహకారంతో అరికట్టాల్సిన అవసరం ఉందని, యువత పెడదారిన పడకుండా వారి భవిష్యత్తును మంచి మార్గంలో కొనసాగడం పై దృష్టి సారించాలని గతంలో యువత మాత్రమే దీని బారిన పడేవారని ఇప్పుడు పిల్లలు కూడా దీని బారిన పడడం విచారకరమని అన్నారు. నగరం లోని స్లం ప్రాంతాలలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, డ్రగ్స్ తీసుకోవడం వల్ల విచక్షణ కోల్పోవడం మానసిక సమస్యకు ఏర్పడతాయని, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ ఈ సత్యనారాయణ సీఎం హెచ్ఓ డా. రాజారెడ్డి,సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఉప కమిషనర్లు సమ్మయ్య, ప్రసన్నారాణి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా ఆయిల్ పాం తోటల పెంపకం పై

**ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సమీక్షా సమావేశం**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జనగామ ఆయిల్ పామ్ విస్తరణ టార్గెట్ రీచ్ కాకపోతే చర్యలు తీసుకుంటాం.ఆయిల్ ఫెడ్ జనగామ జిల్లా ఫీల్డ్ ఆఫీసర్స్, జిల్లా ఆర్థికల్చర్ ఆఫీసర్ తో సమీక్షా సమావేశం నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి జనగామ అయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ని నర్సరీ ఆవరణలో మంగళవారం ఆయిల్ పామ్ సాగు విస్తరణ పై ఆయిల్ ఫెడ్ మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్స్, లతో ఆయిల్ ఫెడ్ చైర్మన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి రివ్యూ చేసారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ట త్మకంగా ఆయిల్ పామ్ సాగు పై ప్రత్యేక ద్రుష్టి పెట్టిన విషయం ను గుర్తు చేస్తూ పామాయిలు తోట ల సాగు విస్తరణ పెంచాలని ఆదేశించారు.సాగు విస్తరణ లో అలసత్వం తో ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కో ఆర్డినేటర్,ఫీల్డ్ ఆఫీసర్ లను హెచ్చరించారు.ఫీల్డ్ ఆఫీసర్స్ ఉదయం 7 గంటలకే ఫీల్డ్ లో ఉండాలని నవంబర్ నుంచి మార్చి వరకు స్పెషల్ డ్రైవ్ కింద సాగు విస్తరణ కోసం అన్ని స్థాయి ల అధికారులు లెగ్ వర్క్ చేయాలని చైర్మన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి సూచించారు.ఇప్పటికే పామాయిలు సాగు పై రైతు లోకం లో విశ్రుత ప్రచారం అయిందని,రైతులను అయిల్ ఫెడ్ లు ప్రతి రోజు రైతుల దగ్గరికి వెళ్లి కన్విన్స్ చేస్తే సులభం గా టార్గెట్ రీచ్ అవుతామని అన్నారు.ఈ సమీక్షా సమావేశం లో ఇన్ ఛార్జి మేనేజర్ ప్రవీణ్ రెడ్డి,జిల్లా ఆయిల్ ఫెడ్ కో ఆర్డినేటర్,ఫీల్డ్ ఆఫీసర్స్ లు పాల్గొన్నారు.




# నేటి నుంచి ప్రపంచ వారసత్వ వారోత్సవాలు

**మొదటి రోజు ఖిలావరంగల్ లో ఉచిత ప్రవేశం**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఖిలావరంగల్ కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి ఈనెల 25 వరకు ప్రపంచ వారసత్వ వారోత్సవాలు జరగనున్నాయి. చరిత్ర, వారసత్వ సంపదపై ప్రజల్లో అవగాహన పెంచడానికి కేంద్ర పురావస్తు వరంగల్ జిల్లాలోని చారిత్రక పర్యాటక కేంద్రమైన ఖిలా వరంగల్ కోటలో మొదటి రోజు (బుధవారం) ఉచిత ప్రవేశాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటనలో తెలిపింది. సాధారణంగా రుసుము చెల్లించి సందర్శించే చారిత్రక కట్టడాలను ఉచితంగా చూసే అవకాశాన్ని పర్యాటకులకు కల్పించింది. ఈ అవకాశాన్ని దూర తీరాల నుంచి వచ్చే పర్యాటకులు, స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర పురావస్తు శాఖ విజ్ఞప్తి చేసింది.



# బిజెపి ఎంపీల కాంగ్రెస్ ఎంపీల కంటే పొలాల్లో దిష్టిబొమ్మలు నయం

**పంటలు కాపాడుతాయి.**
**బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం వరంగల్ ఏనుమాముల వ్యవసాయం మార్కెట్ ను బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీల కంటే పొలాల్లో ఉండే దిష్టిబొమ్మలు నయం దిష్టిబొమ్మలు పంటను కాపాడుతాయి.ఈ 16 మంది బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఉండి, రైతుల గురించి ఒక్క మాట మాట్లాడరు16 మంది బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ కోసం ఏం చేస్తున్నారు పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఈ ప్రభుత్వాలకు కనికరం లేదా.ఈ కాంగ్రెస్ ఎంపీలు నోరు తెరిస్తే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే సరిపోతుంది పత్తి రైతుల గురించి కాంగ్రెస్ ఎంపీలు కేంద్రాన్ని ప్రశ్నించరు, బీజేపీ ఎంపీలు కేంద్రాన్ని అడగరనీ హరీష్ రావు అన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# జర్నలిస్టులు సమాజ నిర్దేశకులు

**నూతన కార్యవర్గానికి ఘన సన్మానం**

**టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

జర్నలిస్టులు సమాజ నిర్దేశకులనిటీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. మంగళవారం స్థానిక వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా శాఖ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గాన్ని అభినందించి, శాలువలతోసత్కరించారు.కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, రాష్ట్ర కార్యదర్శి హర్మిందర్ సింగ్,జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి డబ్ల్యూజెఐ నూతన అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ఉపాధ్యక్షుడు మొగురం రమేష్, సంయుక్త కార్యదర్శి గంగిపల్లి రమేష్, కోశాధికారి చిటుమల్ల మహేందర్, కార్యవర్గ సభ్యులు అనుగు శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ తదితరులను శాలువాలతో సన్మానించారు.డబ్ల్యూజేఐ నూతన కార్యవర్గం జర్నలిస్టుల ఐక్యత,హక్కుల సాధన కోసం కృషి చేస్తుందనే ఆశాభావాన్ని ఎన్జీవోల నాయకులు వ్యక్తం చేశారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు ,జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సందర్భంగా పత్రికా రంగంలో సేవలు, యూనియన్ కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు పరస్పరం చర్చించారు. కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.సత్యనారాయణ పాల్గొన్నారు.



# రాజన్న సన్నిది లో కార్తీక మహోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక ఉత్సవాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో కార్తీక మహోత్సవాల సందర్భంగా వేములవాడలో గల భీమేశ్వర సదన్ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా కొనసా గుతున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ తెలంగాణ ప్రభుత్వం మరియు పరంపర సంస్థ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆంధ్రనాట్యం, పేరని శివతాండవ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సాంస్కృతిక వేడుకల్లో ఆచార్య గురు కళా కృష్ణ నాయకత్వంలో వారి శిష్య ప్రశిష్యులు పుష్పాంజలి, దేవి స్తోత్రం పంచలింగ స్తోత్రం మేలప్రాప్తి, శివపంచలింగ శబ్దాలు తదితర నృత్యావిష్కరణలు అందించారు కార్యక్రమానికి ముందస్తుగా జ్యోతి ప్రజ్వలన డిఈ లు రఘునందన్ మైపాల్ రెడ్డి శ్రావణ్ కుమార్ జయకుమారి బ్రహ్మన్నగారి శ్రీనివాస్ జి అశోక్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక ఉత్సవాలకు శంభరం పలికారు.

# మున్సిపల్ పారిశుధ్య కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ లో పారిశుధ్య కార్మికుని కూతురు పెళ్లికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి 40 వేల రూపాయలను పెళ్ళికానుక కింద అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పారిశుధ్య కార్మికుడు షేక్ మహబూబ్ కూతురు పెళ్లి సందర్భంగా వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వారి కుటుంబానికి పెళ్లి కానుకగా 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, సాయి బాబా, మున్సిపల్ యూనియన్ లీడర్ ప్రభాకర్, ఆనంద్, ప్రభు, జ్యోతి, దీవెన పాల్గొన్నారు.



# సనుగుల పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల ను మండల విద్యాధికారి వి.వినయ కుమార్ తనిఖీ చేశారు ఇందులో భాగంగా వారు అన్ని తరగతులను పరిశీలించి ఉపాధ్యాయుల పని తీరును మరియు విద్యార్థులను వారి పాటాలకు సంబందించిన ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు తదనంతరం మధ్యాహ్న భోజన నిర్వాహకులను వారు వంట చేసే తీరుని ప్రత్యక్షంగా పరిశీలించి వంట పాత్రలు వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాణ్యమైన భోజనం పరిశుభ్రంగా పిల్లలకు అందించాలని మిడ్ డే మీల్స్ మెనూని ఖచితంగా అనుసరించాలని అన్నారు వారి వెంట ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఉపాధ్యాయులు నాగమణి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# మహాత్మానగర్లో (ఎల్ ఎం డి) కొలువుదీరనున్న శ్రీ అయ్యప్ప స్వామి పుణ్యక్షేత్ర ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

ఈనెల 21 నుండి 23 వరకు శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్ప) స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహా కుంభాభిషేక కార్యక్రమాలు.. ..సమస్త జీవకోటిలో మానవజన్మ శ్రేష్టమైనది. తన జన్మను సార్ధకత చేసుకోవాలంటే, ముక్తిని సాధించాలనే ఉద్దేశంతో తీసుకునే దీక్ష "అయ్యప్ప స్వామి" దీక్ష. కలియుగంలో ఉత్తమమైన దీక్షగా భావించి కఠిన నియమాలను అనుసరిస్తూ బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ నియమనిష్ఠలతో దీక్షను కొనసాగిస్తూ స్వామిని దర్శించే గొప్ప దీక్ష , గురు స్వామి మాటపై గురి కలిగి ఉండే దీక్ష , గురువుపై భక్తిని కలిగి ఉండే దీక్ష , బ్రహ్మ, విష్ణు, శివుల ప్రతిరూపముగా భావించి గురువు పైన విశ్వాసం కలిగి ఉండే దీక్ష "అయ్యప్ప స్వామి దీక్ష" , కులము, మతము, జాతి అనే భేదం లేకుండా తీసుకునే ఏకైక దీక్ష "అయ్యప్ప దీక్ష" ఇట్టి దీక్ష స్వీకరణ భాగ్యాన్ని సమస్త హిందువులకు, అయ్యప్ప దీక్షపరులకు కలిగించడానికి కరీంనగర్ జిల్లాలో కొలువుదీరిన వివిధ అయ్యప్ప స్వామి దేవాలయాలతో పాటు నేడు మహాత్మా నగర్ లో ఎన్నో ప్రత్యేకతలతో , వివిధ దేవత మూర్తుల దివ్యదర్శనాలతో కొలువు దీరనున్న శ్రీ అయ్యప్ప దేవాలయము సమస్త భక్త జనులకు , అయ్యప్ప దీక్షపరుల పాలిట ఓ దివ్య క్షేత్రం కానుంది .తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ పుణ్యక్షేత్ర ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు వేళయింది. ఈనెల 21 నుండి 23 వరకు శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్ప) స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా, ప్రాణ ప్రతిష్ట మహా కుంభాభిషేకమహోత్సవాలను శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరక మలములతో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయ కమిటీ శరవేగంగా తగిన ఏర్పాట్లు చేస్తుంది. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా 21 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 8:30 గంటల నుండి మంగళ వాయిద్యము, చతుర్వేదముల స్వస్తి, పుణ్యాహవాచనము, ఆచార్యది రుత్విక్ వర్ణములు, యజ్ఞశాల ప్రవేశము, యజ్ఞశాల సంస్కారము, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపనములు, హోమ కుండ సంస్కారము, అగ్ని ప్రతిష్ట ప్రధాన దేవతా హోమములు, సాయంత్రం 4:30 గంటల నుండి గణపతి, నవగ్రహ, ప్రధాన దేవత మూర్తుల, మూల మంత్ర వాహ నములు, పంచగ వ్యాధి వాసపూర్వక జలాధివాసము, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగములు 22వ తేదీ శనివారం రోజున ఉదయం 8:30 నుండి స్వస్తివాచనము, స్థాపితా దేవతా పూజలు, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవత మంత్ర హవనములు, క్షీరాదివాసము, మూల మంత్ర హవనములు సాయంత్రం 4.30గంటల నుండి పంచసూక్త హవనములు , రుద్రహవనము, ప్రధాన దేవత మంత్ర హవనములు, మహాస్నపనము, ధ్యానాది వాస, శయ్యదివాస, పుష్పాదివాస, ఫలాదివాసములు, షోడశ కళ్యాన్యాసములు, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగములు, 23వ తేదీ ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర




ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హోమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముతో పాటు సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ అనంతరం అల్పాహార కార్యక్రమం, ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామి మార్గనిర్దేశంలో, పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో సమస్త హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు సకుటుంబ సమేతంగా హాజరై శ్రీ అయ్యప్ప స్వామివారి దివ్యకృప, ఆశీస్సులు పొంది, ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా దేవాలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

# రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

**బిజెపినాయకులుయాదగిరి సునీల్ రావు...**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

బిజెపి నాయకులు నగరపాలక సంస్థ మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరారు. మంగళవారం రోజు హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆద్వర్యంలో కాశాయబృంధం మర్యాద పూర్వకంగా కలసి... శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కలిసి పలు అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు ....కరీంనగర్ నగరపాలక సంస్థ సమస్యలతో పాటు కుంటుపడ్డ నగర అభివృద్ధి, 15 ఫైనాన్స్ నిధులు, డంపుయార్డు ప్రక్షాలనకు నిధుల విడుదల, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ తదితర అంశాల పై మనోహార్ లాల్ ఖట్టర్ కు వివరించి... వీటి పరిష్కారం కొసం కృషి చేయాలని కోరారు. ఈ సంధర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... కరీంనగర్ నగరపాలక సంస్థలో పలు రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు... వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీస్కోవాలని మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో మున్సిపాలిటీ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ లో పాలకవర్గం లేకపోవడంతో 15 ఫైనాన్స్ నిధులు విడుదల కాక నిరంతరంగా జరగాల్సిన నగర అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి



నగరపాలక సంస్థ అభివృద్ధి కి ఎలాంటి నిధులు రాక అభివృద్ధి కార్యక్రమాలు జరగక నగర ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని వివరించినట్లు తెలిపారు. నగరంలో డంపుయార్డు సమస్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు డంపుయార్డు ప్రక్షాలనకు తగిన నిధులను విడుదల చేసి... స్థానిక ప్రజల సమస్యలను తీర్చాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో ప్రజలు ఎదుర్కుంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేలా చొరవ తీస్కోవాలని కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కేబినెట్ లో డిసెంబర్ పంచాయతీ ఎన్నికలు జరుపుటకు తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలి

**లేదంటే బీసీల ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుంది!**

**ఎన్నికలు జరిపితే ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రజాపాలన వేడుకల్లో బీసీల నిరసన పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్లో పంచాయతీ ఎన్నికలను పార్టీ పరంగా రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుటకు జరిగిన కేబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని బీసీ సాధికారిత సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తూ వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో జిల్లా బీసీ ముఖ్యనేతల అత్యవసర సమావేశం జరిగింది. బీసీలకు రాజ్యాంగ బద్దంగా చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక ఎన్నికలు జరిపిస్తామని కేంద్రం మెడలు వంచైన బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతామని పదే, పదే పలు ప్రసంగాల్లో చేసిన సిఎం మాట తప్పి,పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపాలని కేబినెట్లో నిర్ణయం తీసుకోవడం బీసీలను మోసం చేసినట్లు అగునని నరేందర్ అన్నారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించగానే మాటతప్పి పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపి స్తామ నడం ఎంతవరకు సమంజసమని,పార్టీ పరంగా లేదంటే ఎన్నికల్లో బొక్కబోర్ల పడడం ఖాయమని,డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రభుత్వం చేపట్టనున్న ప్రజాపాలన వేడుకల్లో బీసీల నిరసన తప్పదని పార్లమెంటును స్తంభింప జేసి,ఢిల్లీని దిగ్బంధించి రాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా రిజర్వేషన్లను సాధించి,షెడ్యూల్ 9 లో చేర్పించి ఎన్నికలు జరిపి ఇచ్చిన మాట నిలుపుకొని బీసీలకు న్యాయం చేయాలని సిఎం రేవంత్ ని నరేందర్ కోరారు సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు చింతలకోటి రామస్వామి గౌడ్,బుర్ర దశగౌడ్,ఉయ్యాల భూమయ్య,చేను హేలపతి లింగంపల్లి దేవయ్య ఓన్నారపు దేవయ్య, ముద్రకోల గణేష్కొరుధాల తిరుపతి,కర్రోజు ప్రభాకర్,కుంభం రవీందర్, మ్యాన రాజేష్, ముద్రాకోల నర్సయ్య, ముదాం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.






# డాక్టర్ సి..ఆన్‌లైన్ ల్యాబ్ స్కామ్..

**ఫేక్అడ్స్.. కమిషన్ బాయ్స్.. టెస్టులు జరగడమే లేదనే సంచలన ఆరోపణలు!!**

కరీంనగర్ ప్రతినిధి (సతీష్)నీలగిరి వార్త

తెలంగాణలో డాక్టర్ సి తరహా ఆన్‌లైన్ డయాగ్నస్టిక్ ప్లాట్‌ఫారమ్‌లపై ప్రజల్లో భారీ అనుమానాలు, భయాం దోళన ఉవ్వ క్తమవుతున్నాయి. అతి తక్కువ రేట్లతో ఆకట్టుకునే ఫేక్ ఆన్‌లైన్ ప్రకటనలు చూసి బుకింగ్ చేస్తున్న రోగులకు అసలు టెస్టులు జరుగుతున్నాయా? లేక ఇవన్నీ కేవలం వాణిజ్య ఉచ్చు పన్నులా? అనే ప్రశ్నలు గట్టిగా వినిపిస్తున్నాయి.అనేక ఫిర్యాదుల ప్రకారం, ఇలాంటి ప్లాట్‌ఫారమ్‌లు ట్రైనింగ్ లేకుండా, సర్టిఫికేషన్ లేకుండా, కమీషన్‌పై పని చేసే శాంపిల్ కలెక్షన్ బాయ్స్‌ని నియమిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. వీరు ఎటువంటి హైజీన్ పాటించకుండానే, కోల్డ్ చైన్ ప్రోటోకాల్ లేకుండానే సాంపిల్స్ సేకరిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ప్రదేశాల్లో సాంకేతిక నిపుణులు, పాథాలజిస్టులు కనబడకపోవడం ఈ మోడల్‌పై పెద్ద అనుమానాలు రేకెత్తిస్తోంది.ప్రజల్లో ప్రధానంగా చలామణి అవుతున్న అత్యంత తీవ్రమైన అనుమానం..సేకరించిన సాంపిల్స్ అసలు ల్యాబ్‌కి వెళ్లడమే లేదని. చాలా మంది రోగులు కొన్ని నిమిషాల్లోనే రిపోర్టులు వస్తున్నాయని, వేరువేరు రోగులకు అదే సంఖ్యలు, అదే వ్యాల్యూలు రిపోర్టుల్లో కనిపిస్తున్నాయని చెప్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ రేట్లకు నిజమైన బయోకెమిస్ట్రీ లేదా హీమాటాలజీ పరీక్షలు నిర్వహించడం ఆర్థికంగా అసాధ్యం.ఈ అనుమానాలు నిజమైతే, ఇది రాష్ట్రంలో జరిగిన అత్యంత పెద్ద డయాగ్నస్టిక్ మోసా ల్లో ఒకటి కావచ్చు. ఫేక్ రిపోర్టులు రోగులకు తప్పు డయాగ్నసిస్, ఆలస్యమైన చికిత్స, తప్పుడు నమ్మకం, అవసరం లేని మందులు వంటి తీవ్రమైన ప్రమాదాలు కలిగించవచ్చు. ముఖ్యంగా మధుమేహం, థైరాయిడ్, గర్భిణులు, హృద్రోగులు, వయో వృద్ధుల్లో ప్రాణాపాయం కూడా



కలగవచ్చు. కొందరు నిపుణులు అంటున్నారు.

# మర్రిపల్లిలోని మార్కెట్ కమిటీ స్థలం, షటర్ల టెండర్ల ప్రక్రియపై కీలక చర్చ

**మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి విస్తరణ లక్ష్యంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన మంగళవారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు కీలక అంశాలపై చర్చించి, అభివృద్ధి దిశగా తీర్మానాలు చేశారు. వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన నూతన కార్యాలయాన్ని త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని చైర్మన్ రొండి రాజు డైరెక్టర్ల ముందు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ మండలంలోని మర్రిపల్లిలో 12 ఎకరాల విస్తీర్ణంలో మార్కెట్ కమిటీకి స్థలాన్ని కేటాయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ నిర్మాణం పూర్తి కావాలని తద్వారా స్థానిక రైతాంగానికి ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావ డానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైర్మన్ అన్నారు. నూతన మార్కెట్ నిర్మాణం పూర్తయితే, వేములవాడ ప్రాంత రైతాంగానికి అనేక సేవలు, మెరుగైన సౌకర్యాలు లభించే అవకాశం ఉందని రొండి రాజు వ్యాఖ్యానించారు. ఇది రైతులకు తమ ఉత్పత్తులను విక్రయించడానికి మరింత అనుకూలమైన వేదికగా మారుతుందని తద్వారా వారు మెరుగైన ధరలను పొందేందుకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో చర్చించిన మరో ముఖ్యమైన అంశం కోరుట్ల బస్టాండ్‌లో మార్కెట్ కమిటీకి చెందిన మూడు షటర్ల కాల పరిమితి ముగుస్తుండటంతో వాటిని తిరిగి లీజుకి ఇచ్చేందుకు టెండర్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్ణయం ద్వారా కమిటీకి సంబంధించిన ఆస్తుల నిర్వహణ ఆదాయ వనరులను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు ఈ ప్రత్యేక సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని, వేములవాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై తమ వంతు సహకారం అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు



# దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**పోలీసు సిబ్బంది ప్రజల కోసం పని చేయాలి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పోలీసు సిబ్బంది ప్రజల కోసం పని చేయాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. దేవునిపల్లి పోలీస్ స్టేషన్?ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీం, ఎస్?హెచ్?వో, మెన్ రెస్ట్ రూం, లాక్ అప్ రూం, స్టేషన్ పరిసరాలు, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విస్తృతంగా డ్రంకన్? డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలన్నారు. సిబ్బంది వారికి కేటాయించిన గ్రామాలకు సంబంధించి పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఆయన వెంట ఏఎస్పీ చైతన్య రెడ్డి, రూరల్ సీఐ రామన్, ఎస్సై రంజిత్, సిబ్బంది ఉన్నారు. పొగమంచులో ప్రయాణాలకు దూరంగా ఉండాలని రాత్రిపూట ప్రయాణాలకు దూరంగా ఉండాలని ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. తీవ్రమైన పొగమంచు నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప తెల్లవారుజామున ప్రయాణాలు చేయవద్దన్నారు. రోడ్లపై పొగమంచు కారణంగా వాహనదారులు, పాదచారులు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. వాహనాలను నిదానంగా, శ్రద్ధగా నడపాలని సూచించారు. హెడ్‌లైట్లు లోబీమ్‌లో ఉంచి, పరిస్థితులకు అనుగుణంగా ఫాగ్ లైట్లను ఉపయోగించాలన్నారు. తక్కువ వీక్షణ కారణంగా ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం ప్రమాదకరమని చెప్పారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



# ఇంటర్ స్టేట్ షోటోకాన్ కరాటే చాంపియన్ షిప్-2025 పోటీల్లో ఆర్కిడ్స్ విద్యార్థుల ప్రతిభ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నల్గొండ జిల్లా, నకిరేకల్ పట్టణంలో జే కె ఏ ఐ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతరాష్ట్ర షోటఖాన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో ఆర్కిడ్స్ హై స్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థుల్లో అబిష్ మరియు చరణీ గోల్డ్ మెడల్స్ సాధించి పాఠశాల పేరును గర్వంగా నిలబెట్టారు. అలాగే తమన్నా, జవేరియా సిల్వర్ మెడల్స్ సాధించగా వర్షిత,ఇశాంక్ సాంబశివ మెరిట్ బహుమతులను అందుకున్నారు. ఈ విజయం వెనుక పాఠశాలలో జరుగుతున్న సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమంలో బ్లాక్ సెకండ్ డి ఏ ఎన్ ట్రైనర్ శ్రీమతి సుమాంజలిలి పర్యవేక్షణలో విద్యార్థులు పొందిన శిక్షణ కీలక పాత్ర పోషించింది. విద్యార్థుల ఈ అద్భుత ప్రతిభను అభినందిస్తూ పాఠశాల చైర్మన్ ప్రిన్సిపాల్ సిహెచ్. గోవర్ధన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి మేడం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ %ఙ% ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,"మా విద్యార్థులు చదువుతో పాటు కరాటే, యోగా, క్రీడలు తదితర రంగాల్లో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ పాఠశాల కీర్తిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిలబెడుతున్నారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దృఢమైన సంకల్పంతో ముందుకు సాగాలి - జిఎం రాధాకృష్ణ

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో పదోన్నతి పొందిన మహిళల ఉద్యోగాలకు ఏరియా జిఎం రాధాకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతు ఏరియాలో పనిచేస్తున్న పదిహేను మంది మహిళా ఉద్యోగులు పదోన్నతి పొందినట్లు తెలిపారు. కేకే ఉపరితల గనిలో 11 మంది, జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న మరో నలుగురు మహిళా బదిలి వర్కర్లకు జనరల్ అసిస్టెంట్ పదోన్నతి పొందారని అన్నారు. ఉద్యోగులు దృఢమైన సంకల్పంతో సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాల్లో భాగం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.లలిత్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, శాంతిఖని ఏజెంట్ ఎం.డి ఖాదిర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఏ.ఐ.టీ.యూ.సీ జి.ఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ గీతిక తదితరులు పాల్గొన్నారు.



# ఏరియా ఆసుపత్రిలో బండి సంజయ్ నిధులతో ఏర్పాటుచేసిన పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మావోయిస్టు అగ్రనేత హిడ్మ ఎన్కౌంటర్ నేపథ్యంలో ఘాటు వ్యాఖ్యలు దేశంలో మార్చి 2026 నాటికి మావోయిజం అంతం కావడమే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా లక్ష్యం మరో నాలుగు మాసాలు మాత్రమే గడువు ఉంది. స్వచ్ఛందంగా లొంగిపోవాలని కోరుతున్నా మేము బ్యాలెట్ నమ్ముకొని దేశంలో మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ పరిపాలన అందిస్తున్నారు బుల్లెట్ నమ్ముకొని మీరు మార్చగలిగినది, చేయగలిగినది ఏమీ లేదు. స్వచ్ఛందంగా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవండి. తుపాకి వదిలి జనజీవన స్రవంతిలో కలిసిన వారికి ప్రభుత్వం అండగా ఉంది తుపాకి గొట్టముతో కాకుండా సమాజంలోకి వచ్చి ప్రజలను చైతన్యవంతం చేయండి అనేక నిరుపేద ఎస్సీ ఎస్టీ కుటుంబాల నుండే మావో యిస్టులలో ఉన్నారు అన్యం పుణ్యం ఎరగని మైనర్లకు తుపాకులు ఇచ్చి వాళ్ళ జీవితాలతో ఆడుకుంటున్నారు అర్బ న్ నక్సలైట్ల మాటలు నమ్మి అడవిలో అన్యాయం కావద్దు అర్బన్ నక్సలైటు ఏసీ గదుల్లో ఉండి నిరుపేద కుటుంబాల యు వతి యువకులను అడవుల్లో తిప్పుతున్నారు రాజకీయంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అర్బన్ నక్సలైట్లు కొమ్ము కాస్తూ ఆస్తులు కూడగట్టుకుంటున్నారు నక్సలైట్లకంటే అర్బన్ నక్సలైట్లు అత్యంత ప్రమాదకరం ఇప్పటివరకు అనేకమంది లొంగిపోయారు. మిగతావారు కూడా లొంగిపోవాలని కోరుతున్నా హెడ్మా లాంటి నాయకులే ఎన్కౌంటర్ లో చనిపోయాడు. తుపాకులు చేత పట్టుకొని చంపుతామని ఒకవైపు చెపుతూ మరోవైపు చర్చలు అంటే ఎలా నమ్ముతారు అమాయక ప్రజలను, పోలీసులను చంపుతామంటే తాము ఊరు కోము. జాతీయ జెండాలు ఎగరవలసిన చోట.. నల్లజెండాలను ఎగరవేస్తే వారిని ఏమనాలి....



# కల్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న-ఎమ్మెల్యే మదన్మోహన్

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నాగిరెడ్డిపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. మొత్తం 65 మంది లబ్ధిదారులకు ఈ కార్యక్రమంలో ఆర్థిక సహాయం అందింది. ఈ కార్యక్రమానికి ఆర్‌డిఓ అధికారి, ఎంఆర్‌ఓ, ఇతర ప్రభుత్వ అధికారులు, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. లబ్ధిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు చెప్పారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.



# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి పంచముఖి హనుమాన్ ఆలయంలో కార్తీక మాస వన భోజనాలు







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి పంచముఖి హనుమాన్ ఆలయంలో కార్తీక పౌర్ణమి మాస చివరి సోమవారం కావడంతో వన భోజనాలు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వైద్య కిషన్ రావు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి మాస చివరి సోమవారం సందర్భంగా వనభోజనాలు పెట్టడం జరిగిందని తెలిపారు. గత నెల రోజులుగా ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతిరోజు ఆకాశ దీపారాధన, కార్తీక పౌర్ణమి రోజు 2 వేల 500 దీపారాధన జ్వాలాతోరణం నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు అర్చకులు శ్రీనివాస%ఎఙ% ప్రసాద్ శర్మ, రంజిత్ శర్మ,డైరెక్టర్స్ దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి, శంకరయ్య, బీమ్ రాజు గంగమణి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, మల్లేష్ యాదవ్, పంపరి లక్ష్మణ్, గోనె శ్రీనివాస్,కిరణ్ చిట్టిమెల బాలాజీ, మహిళా భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీక మాసం సోమవారం ఆఖరి వారం సందర్భంగా ఆకాశదీపం పంపరి లక్ష్మణ్ దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆకాశ దీప ముట్టించినారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మరియు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొబైళ్ల ద్వారా సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

**- ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



మొబైల్స్? కేంద్రంగా సైబర్ మోసాలు జరుగుతున్నాయని, ప్రతిఒక్కరూ ఫోన్ వినియో గంలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. గత 15 రోజుల్లో పోగొట్టుకున్న 143 మొబైళ్లను రికవరీ చేయగా జిల్లా పోలీస్? కార్యాలయంలో ఎస్పీ మంగళవారం వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది రూ.2.75 కోట్ల విలువైన 1,722 మొబైళ్లు రికవరీ చేయడం జరిగిందన్నారు. ప్రతినెలా స్పెషల్ డ్రైవ్ ద్వారా 150కి పైగా ఫోన్లను రికవరీ చేసినట్లు చెప్పారు. సీఈఐఆర్ పోర్టల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం రూ.6.67 కోట్ల విలువైన 4,269 మొబైళ్ల రికవరీ చేసి బాధితులకు అప్పగించామన్నారు. బాధితులు ఫోన్ పోయినా, చోరీకి గురైనా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్?ను తిరిగి పొందవచ్చని పేర్కొన్నారు. వెంటనే స్థానిక పోలీస్?స్టేషన్?లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫోన్ల రికవరీలో కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# సంకేపల్లి పట్టా భూముల లోకి వచ్చి చేరిన మిడ్ మానేరు నీళ్లు

**పరిశీలించిన వ్యవసాయ కమిటీ మాజీ ఏఎంసి డైరెక్టర్ బండారి శ్రీనివాస్‌లి**

**పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని సంకేపల్లిలో పట్టా భూముల లోకి మిడ్ మానర్ బ్యాకు వాటర్ రావడంతో భారీగా పంట నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేసినారు రైతులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ చేతికొచ్చిన పంట నీటి పాలయ్యి రైతులు ఆవేదన చెందుతున్నారని వేములవాడ అర్బన్ మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం సంకేపల్లి లో నీట మునిగిన పంట పొలాలను వారు సందర్శించారు. వారు మాట్లాడుతూ మిడ్ మానేరు బ్యాక్ వాటర్ తో పంట నష్టపోయి రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రైతులకు న్యాయం జరగెల చూడాలి అని స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ తీసుకుని వెంటనే నీటిని కిందికి వదలాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బండారి శ్రీనివాస్ మాజీ ఎఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగుల రాము ఎల్లయ్య బాలయ్య పర్శరామ్ నాగరాజు మహేష్ రాజమాల్లయ్య పి.సతీష్ రాజమల్లయ్య, డి. కనుకయ్య ఉన్నారు.

## నవంబర్ 26 ,28 వరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర స్థాయి గర్ల్స్ కన్వెన్షన్ జయప్రదం చేయండి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజనా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండల గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది ఈ నెల 26 నుండి 28 వరకు నిజామాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలనే సంకల్పంతో బెలూన్స్ ఎగరవేత కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజనా మాట్లాడుతూ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ మహిళా విద్యార్థినుల హక్కులు, భద్రత, విద్యా అవకాశాలు నాయకత్వ వికాసం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించే వేదికగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాలోని విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను ధైర్యంగా వినిపించాలని పిలుపునిచ్చారు అదే విధంగా విద్యార్థినిలు చదువులోనే కాకుండా సామాజిక రంగంలో కూడా ముందడుగు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మండల గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ నాయకులు దిక్షిత వైష్ణవి సన నాగరాణి పాల్గొన్నారు.




## ప్రజావాణి కి 87 దరఖాస్తులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ రవితేజ వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రజావాణి లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు సంబంధించి వివిధ రకాల సమస్యల పై అర్జీలను స్వీకరించి అర్జీ దారుని యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించి ఇళ్ల నిర్మాణాలకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు .ఆయా శాఖలకు సంబంధించిన దరఖాస్తులు విద్యా, వైద్యం, మిషిన్ భగీరథ, విద్యుత్, %సుషీ, తీఎ%, భూభారతి, రెవెన్యూ కు సంబంధించిన వివిధ రకాల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించి సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు ఈ సందర్భంగా తహసిల్దార్లతో మాట్లాడుతూ భూభారతీ, రెవెన్యూ సదస్సులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని, అలాగే ఆయా మండలాల తహసీల్దార్లు వరి కొనుగోలు కేంద్రాలను ప్రతీ రోజు పర్యవేక్షించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజావాణి కి 87 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## డివైడర్ ను ఢీకొన్న బైక్.. దంపతులకు గాయాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బైక్ అదుపు తప్పి డివైడర్?ను ఢీకొట్టగా దంపతులకు గాయాలు అయ్యాయి. ఈ ఘటన సదాశివనగర్ మండలం కుప్రియాల్ స్టేజీ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు కమ్మరి నవీన్, సౌందర్య రోజు మాదిరిగానే కామారెడ్డికి పనికి వెళ్తున్నారు. కుప్రియాల్ స్టేజీ వద్దకు రాగానే బైక్? అదుపు తప్పి డివైడర్?ను ఢీకొంది. ఈ ఘటనలో బైక్?పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు ఘటన స్థలానికి చేరుకొని తమ వాహనంలో ఇద్దరిని కామారెడ్డి జీజీహెచ్?కు తరలించారు. ఈ ప్రమాదంలో నవీన్?కు స్వల్ప గాయాలు కాగా, సౌందర్య తలకు బలమైన గాయమైంది. దాంతో ఆమెను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.




## పేదింటి ఆడబిడ్డ పెళ్లి కి ఉప్పల ఫౌండేషన్ చేయూత

అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలా ఆదుకుంటూ ఆపద్బాంధవుడిగా

ఆడబిడ్డల వివాహానికి అండగా నిలుస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త.

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి.**



హైదరాబాద్ లోని నాగోల్ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో వాసవి హాస్పిటల్ లో పని చేస్తున్న సాయి వివాహం వున్నందున అమ్మాయి అనూష కి వివాహానికి పూస్తే మట్టెలు చీర,గాజులు ను టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పూస్తే మట్టెలు చీర గాజులు అందజేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లిబాల లక్ష్మి , సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు శ్రీ తిలింగరామేశ్వర స్వామి ఆలయంలో కార్యక్రమంలో పాల్గొన్న

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్

**నాగిరెడ్డిపేట,నీలగిరి వార్త:**

నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామంలోని శ్రీ త్రిలింగారామేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే మదన్ మోహన్ లాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో, భక్తులతో కలిసి పాల్గొన్నారు.తరువాత ఎమ్మెల్యే గ రామేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ స్వామివారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.గ్రామంలోని భక్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారి పూజా కార్యక్రమంలో పాల్గొని వారిని సత్కరించారు.



## విద్యార్థులే దేశానికి వెన్నుముక

నేటిబాలలే రేపటి పౌరులుమత్తు పానియాలకు దూరంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

విద్యార్థులే దేశానికి వెన్నుముక నేటిబాలలే రేపటి పౌరులుమత్తు పానియాలకు దూరంగా ఉండాలి .జిల్లా కేంద్రంలోని కళాభారతి స్టేడియంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,"విద్యార్థులే దేశానికి వెన్నుముకనేటి బాలలే రేపటి పౌరులు" అని పేర్కొన్నారు.యువత దేశాభివృద్ధికి పునాది , ప్రతి విద్యార్థి మత్తు పానియాలు, మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల ప్రభావం వ్యక్తిగత జీవితంపై తీవ్రమైన దుష్ప్రభావాలు చూపుతుందని, కుటుంబం,సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగ రాణి, ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, డి డబ్ల్యు ఓ ప్రమీల, సంబంధిత జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## గాయపడిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం పాఠశాల వద్ద జరిగిన బైక్ ప్రమాదం గాయపడి కాలు కి ఆపరేషన్ చేయించుకున్న ముగ్గురు బాలికలుకు ప్రభుత్వం పూర్తి వైద్యం అందిస్తున్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు . మంగళవారం తాళ్లపూడి మండల టీడీపీ నాయకులు కాకర్ల శ్రీనివాస్, కైగాల శ్రీనివాస్ లు బాధిత విద్యార్థినిల ముగ్గురు ఇళ్లకు వెళ్లి ఒక్కొక్కరికి రు 10 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు సిద్దా దుర్గా ప్రసాద్, నామన పరమేశ్వరరావు, కూచిపూడి గణపతి బల్లిపాడు కు చెందిన మద్దుకురి శంకరం, జగదీష్, ఉప్పులూరి రమేష్, కొప్పాక జవహర్ వివిధ గ్రామాల టీడీపీ నాయకులు హాజరయ్యారు. మండల స్థాయి అధికారులు ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏ.ఈ. సూర్జహాన్, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.



## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ బంగారు పాపమ్మ అమ్మ వారి ఉత్సవాలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం లోని అన్నదేవరపేట గ్రామం లో గ్రామస్థుల ఆరాధ్య దేవత బంగారు పాపమ్మ అమ్మవారి ఉత్సవాలు గత నాలుగు రోజులు గా వైభవంగా జరుగుతున్నాయి . నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరుగుతున్నాయి గ్రామస్తులు చుట్టుపక్క గ్రామ భక్తులు అధిక సంఖ్య లో వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. పూజా కార్య క్రమాలతో పాటు రాత్రి వినోద కార్యక్రమాలు ఐదు రోజులపాటు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం అంతా వివిధ దుకాణాలు, విద్యుత్ ద్దీప అలంకరణలతో నిండింది. పోలిస్ నిఘా 24 గంటలు సాగుతోంది. ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.



## ఎల్లారెడ్డిలో నశా ముక్త్ భారత్ నినాదం కమిషనర్ నేతృత్వంలో అవగాహన

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి పట్టణాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుంచి పూర్తిగా దూరం చేయాలని లక్ష్యంగా తీసుకుని ఎల్లారెడ్డి పురపాలక సంఘం మంగళవారం కీలక కార్యక్రమం నిర్వహించింది. పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బందికి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, నిర్మూలన మార్గాలు, సమాజంపై ప్రభావం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యువతే దేశానికి పునాది%ొ% యువత మాదకద్రవ్యాల బారినపడితే దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. అందుకే 'నశా ముక్త్ భారత్' లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వాసంతి పాల్గొని డ్వాక్రా మహిళలు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది చేత మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయించారు. మార్పు మనతోనే ప్రారంభం కావాలి%ొ% కుటుంబం, సమాజం, స్నేహితులు మాత్రమే కాదు మనమూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని ఈ సందర్భంగా వారు సంకల్పబద్ధంగా ప్రకటించారు. పాల్గొన్న మహిళలు, ఆర్పీలు, సిబ్బంది మాట్లాడుతూ ఎల్లారెడ్డిని పూర్తిగా మాదకద్రవ్య రహిత మండలంగా మార్చేందుకు తమ శక్తి మేరకు పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పురపాలక సంఘం మాదకద్రవ్యాల నివారణలో సమాజం మొత్తం కలిసి ముందుకు రావాల్సిన అవసరాన్ని స్పష్టంగా చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, మెప్మా ఆర్పీలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనే నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలో పీఎంఏజీవై గ్రాంట్ రు. 20 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి డ్రైనేజీ నిర్మాణాన్ని మంగళవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టబడి ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిద్ధ దుర్గాప్రసాద్ నామన పరమేశ్వరరావు కైగాల శ్రీనివాస్, కాకర్ల శ్రీనివాస్, కూచిపూడి గణపతి ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు మండలం దేచెర్ల గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ యోజన కేంద్ర ప్రభుత్వం పథకంలో గ్రాండ్ ద్వారా రు. 20 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ డ్రైనేజీకి మంగళవారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగర్జున,ఎంపీపీ కాకర్ల నారాయుడు, వైస్ ఎంపీపీ వీరమల్ల నారాయుడు, కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి నారాయణ పి. కె రంగారావు,పొట్రు సిద్దు, కోమటి కృష్ణంరాజు ఏఎంసీ డైరెక్టర్లు కొప్పాక విజయ్,కుమార్ జొన్న బాలకృష్ణ, చౌటుపల్లి శివ పెరుగు పోతురాజు పెరుగు సాంబశివరావు ప్రభుత్వ అధికారులు గ్రామస్తులు కూటమి నాయకుడు పాల్గొన్నారు.



## గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు ప్రధమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా మంగళవారం విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జూనియర్స్ కి పుస్తక పఠన ఆవశ్యకత, సీనియర్స్ కి డిజిటల్ గ్రంథాలయ ఆవశ్యకత అనే అంశంపై విద్యార్థులకు పోటీ నిర్వహించడం జరిగినది.సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి కే సుగుణ కుమారి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. గ్రంథాలయ సిబ్బంది పి వెంకట్, కే ప్రశాంత్ కుమార్, బీ రుక్మిణి మరియు రీడర్స్ కే ఆంజనేయులు, కే సాయి కృష్ణ, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.





# పట్టాలకెక్కనున్న జై హనుమాన్




తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.

# మహారాణి నయన అడుగు పెట్టింది



నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని వెల్లడించింది. నవంబర్ 26న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిపింది.




# త్వరలోనే ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తి

## దర్శకుడు హరీష్ శంకర్ కీలక ప్రకటన

గబ్బర్‌సింగ్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ , హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' కొన్ని సన్నివేశాలు మినహా ఈ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సాంగ్‌లో వింటేజ్ లుక్‌ను రివీల్ చేశారు. మళ్లీ ఇప్పటిదాకా సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే రిలీజ్ చేస్తామంటూ ఇటీవల టీమ్ చిన్న హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా దర్శకుడు హరీష్ శంకర్ అధికారికంగా వెల్లడించారు. అల్లరి నరేష్ హీరోగా నటించిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ గురించి అడగ్గా... 'చిన్న కరెక్షన్... ఉస్తాద్ గురించి చిన్న న్యూస్ ఉండదు. పెద్ద న్యూస్ ఉంటుంది. డిసెంబరులో ఫస్ట్ సాంగ్ వస్తుంది. త్వరలోనే డేట్ చెబుతాం. డిసెంబర్ 31కి మీకు జోష్ వస్తుందందని చెప్పగా ఫ్యాన్స్ ఫుల్ జోష్ ఫీలయ్యారు. పవన్‌కల్యాణ్ సరసన రాశీఖన్నా, శ్రీలీల నాయికలుగా నటిస్తున్నారు.



# రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ

యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు.తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు.ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి ముద్దు గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్- రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు. అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఎంత నిజముంది అనేది తెలియాల్సి ఉంది.